# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జ జనం — జనం రిపోర్టర్ — జనశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 203, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -18 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే : సుప్రీంకోర్టు



స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది

ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది

నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను కోర్టు ఆదేశించింది

## మాది సెక్యులర్ పార్టీ : ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఖర్గే కౌంటర్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. సిద్ధాంతాలు, సమస్యలు, రాజ్యాంగం ఆధారంగానే తమ పార్టీ ఓట్ల కోసం విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు 'ఓటు జిహాద్' సృష్టిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

## తమ్ముడి పాడె మోసి రుణం తీర్చుకున్న చంద్రబాబు-లోకేష్, రోహిత్ సైతం..!



అమరావతి : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నిన్న హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చనిపోయిన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడుకు ఇవాళ ఆయన స్వగ్రామం నారావారిపల్లెలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఇందులో సీఎం చంద్రబాబు, ఆయన మిగతా..2లో

## ఏపీలో వైసీపీని మామూలుగా కొట్టలేదు : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్



వివరాలు 2లో..

మహాయుతి అభ్యర్థి ముంగంటివార్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు

"నా పిల్లలు ఇద్దరితో నేను మరాఠీలో మాట్లాడుతాను, భాష మీద గౌరవంతో నేర్చుకున్నాను

బలాసాహెబ్ ఠాక్రే గారి పుణ్య తిథి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నాను"

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ ఆ రాష్ట్రంలోని చంద్రా పూర్ జిల్లా, బల్లార్పూర్ నియోజ కవర్గంలో ఎన్డీఏ తరఫున ప్రచారంలో పాల్గొ న్నారు. మహాయుతి అభ్యర్థి ముంగంటివార్‌కి మద్ద తుగా ఎన్నికల ప్రచార సభలో మాట్లా డారు. ఏపీలో వైసీపీని మా మూలుగా కొట్ట లేదని, మిగతా..2లో

## తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్నారు: బండి సంజయ్



- తెలంగాణకు రేవంత్, కేటీఆర్ ఇద్దరు సీఎంలు అన్న బండి సంజయ్
- కేటీఆర్ నటన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా అని ప్రశ్న

2లో

# జగన్ ఇంచార్జిల విషయంలో మళ్లీ తప్పు చేస్తున్నారా ?



సాధారణంగా ఓటమి చెప్పే పాఠాలు జాగ్రత్తగా విశ్లేషించుకుని భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ప్రతీ పార్టీ అడుగులు

ఎందుకు ఈ తరహా ఫలితాలు వచ్చాయన్న దాని మీద పార్టీలో అంతర్మధనం సాగింది

మళ్లీ గతంలో చేసిన తప్పులనే చేస్తూ పోతోందా అన్న చర్చ అయితే పార్టీలో సాగుతోంది

వైసీపీ ఘోర ఓటమి తరువాత వారు పునరాలోచనలో పడి ఈ విధంగా నిర్ణయం తీసుకున్నారు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పార్టీని పునర్ నిర్మించే క్రమంలో ఉన్నారు. అయితే జగన్ ఈ విషయంలో అనుసరిస్తున్న తీరు పట్ల మాత్రం చర్చ సాగుతోంది. ఇటీవల జరిగిన మిగతా..2లో

## మళ్లీ అట్టుడుకుతున్న మణిపూర్... సీఎం బీరెన్‌సింగ్ నివాసంలోకి నిరసనకారుల చొరబాటు యత్నం



- సీఎం బీరెన్‌సింగ్ నివాసంపై దాడికి నిరసనకారుల ప్రయత్నం
- టియర్ గ్యాస్ ప్రయోగించి చెదరగొట్టిన భద్రతా బలగాలు
- ఇటీవల కనిపించకుండా పోయిన ఆరుగురు వ్యక్తులు చనిపోయినట్టు గుర్తించడంతో ఒక్కసారిగా చెలరేగిన ఆందోళనలు
- సమగ్ర పరిష్కారాన్ని చూపాలని కోరుతున్న సివిల్ సొసైటీ గ్రూపులు
- మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమై సమస్య పరిష్కరించాలని 24 గంటల అల్టిమేటం

## అధిష్టానం పై తిరుగుబాటు దిశగా

# తెలుగు తమ్ముళ్లు.

- ధూళిపాళ్లకు మద్దతుగా అన్ని వర్గాలు మద్దతు..
- పదవి ఇచ్చేవరకు తాడోపేడో..
- రోజురోజుకు పెచ్చరిల్లుతున్న నిరసన..
- అధిష్టానం దిగి రావాలని పట్టు.



పొన్నూరు నవంబర్ 17. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు మంత్రి పదవుల్లో కానీ నామినేటెడ్ పదవుల్లో కానీ అధిష్టానం స్థానం కల్పించకపోవడంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల తెలుగు తమ్ముళ్ల ఆగ్రహ జ్వాలలు పుట్టిస్తున్నారు. గత వారం రోజుల నుండి రోజుకొక సామాజిక వర్గం పత్రికాముఖంగా అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీలో తిరుగులేని నాయకుడిగా పేరుందిన శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై అధిష్టానం చిన్నచూపు చూడటంపై నియోజకవర్గస్థాయిలో తెలుగు తమ్ముళ్లు నిరసనలు చేపడుతున్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ధూళిపాళ్ల ను ఆనాడు అధిష్టానమే జె జె లు పలకటం గమనార్హం. గత వైసీపీ పాలనలో ప్రభుత్వం పై ఎదురొడ్డి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మిగతా..2లో

## రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా ? : కేటీఆర్



2లో

- తెలంగాణ రైతులకు సంకెళ్లు వేసినందుకా అని కేటీఆర్ ప్రశ్నించారు
- ఏడాది కావస్తున్నా గ్యారెంటీ కార్డును పాతాళంలో పాతిపెట్టినందుకా అని దుయ్యబట్టారు
- అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేసినందుకా అని కేటీఆర్ ఫైర్

# కేసీఅర్ జగన్ ఒకేసారి వస్తారంట !

- ఇద్దరూ ప్రజల నాడిని పసిగట్టినట్లుగా భావించి చివరికి ఫలితాల వద్ద ఖంగు తిన్నారు
- విషాదాంతం ఇక ఓడాక కేసీఅర్ ఫార్మ్ హౌస్ కి పరిమితం అయ్యారని విమర్శలు
- సూపర్ సిక్స్ హామీలలో ఇంకా టీడీపీ కూటమి ప్రభుత్వం నెరవేర్చాల్సి ఉంది
- ఒక్కసారి జగన్ జనంలోకి రావాలే కానీ ప్రజా దరణ విషయంలో తిరుగు ఉండదు



2లో

## మహారాష్ట్రలో పవన్? కల్యాణ్? 'జై తెలంగాణ' నినాదం



- మహారాష్ట్రలో బీజేపీ తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్న జనసేన అధినేత
- ఆ ప్రాంతంలో తెలంగాణ వారు ఎక్కువగా ఉన్నారని గుర్తు చేసిన పవన్ కల్యాణ్
- తెలంగాణ పోరాటాల గడ్డ అంటూ ప్రసంగం

ఢిల్లీ : మహారాష్ట్రలో జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'జై తెలంగాణ' మిగతా..2లో

## డప్పు దరువుల మధ్య మోదీ-మోదీ నినాదాలు.. నైజీరియాలో ఘన స్వాగతం!



- బాలికలు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు
- ప్రధాని మోదీ రాకతో ప్రవాస భారతీయ వర్గాల్లో ఉత్కంఠ వాతావరణం
- 15 సంవత్సరాల తర్వాత భారత ప్రధాని నైజీరియాకు
- మన దేశాల మధ్య ద్వైపాక్షిక స్నేహాన్ని మరింతగా బలోపేతం

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సోమవారం - 18 - నవంబర్ - 2024

## ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని సీఏస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులంతారూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని.. 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతే.. తామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను కోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబర్ 13 వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ సందర్భంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజధానిలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండీసీ అక్టోబర్ 18న సుప్రీంకోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకు పైగా ఘన వ్యర్థాలు శుద్ధి కాకుండా మిగిలిపోతున్నాయని.. ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది. దేశ రాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్ ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీం కోర్టు ఎండీని మందలించింది.

## ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు చేయాల్సిందే : సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలకు ఆదివారం ఖర్గే కౌంటర్ ఇచ్చారు. తమ పార్టీ రాజ్యాంగాన్ని విశ్వసిస్తుందని అన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా కులం, విద్య, మతం, వర్ణం, వర్గం మరియు ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా 18సంవత్సరాల వయస్సు నుండి మరణించే వరకు ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉందని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతం లౌకికవాదమని, తాము వారికిలా (బిజెపి) గొడవలు సృష్టించమని, దుష్ప్రచారాలు చేయమని, రాజ్యాంగం ప్రకారం ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ (ఇసి) నోటీసుపై స్పందిస్తూ.. నోటీసును స్వాగతిస్తున్నామని అన్నారు. నవంబర్ 18లోగా సమాధానం పంపిస్తామని అన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ కూడా స్పందించారు. " రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సోయాబీన్, పత్తిధరలు పడిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యాసంస్థలు పెరుగుతున్నాయి, యువత చదువుకుంటున్నారు కానీ ఉద్యోగాలు లేవు. మహారాష్ట్రలో ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ పక్కదోవ పట్టిస్తూ.. ఫడ్నవీస్ ఓటు జీహాద్ అనే పదాన్ని ఉపయోగించి మతపరమైన విభేదాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారు" అని పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20 ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 23న కౌంటింగ్ జరగనుంది.

## తమ్ముడి పాడె మోసి రుణం తీర్చుకున్న చంద్రబాబు-లోకేష్, రోహిత్ సైతం..!

మొదటి పేజి తరువాయి

కుమారుడు, మంత్రి నారా లోకేష్ తో పాటు రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా రోహిత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి నారావారిపల్లెకు చేరుకున్న రామ్మూర్తి నాయుడు భౌతిక కాయానికి ఇవాళ పలువురు మంత్రులు, వీఐపీలు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం రామ్మూర్తి నాయుడు భౌతిక కాయాన్ని నారావారిపల్లెలోని వారి పూర్వీకులకు అంత్యక్రియలు జరిగిన ప్రాంతానికి అంతిమ యాత్రగా తరలించారు. ఈ యాత్రలో చంద్రబాబుతో పాటు లోకేష్, రోహిత్ తో పాటు పలువురు నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో తమ్ముడు రామ్మూర్తి నాయుడు పాడె మోసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన రుణం తీర్చుకున్నారు. చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్, నారా రోహిత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా రామ్మూర్తి నాయుడు పాడె మోశారు. రామ్మూర్తి నాయుడు రాజకీయాల్లోకి వచ్చిన తొలి నాళ్లలో అన్న చంద్రబాబుకు చేదోడు వాదోడుగా నిలిచారు. దీంతో పాటు ఆయనకు ఓసారి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి గెలిపించారు కూడా. ఇప్పుడు చంద్రబాబు పాడెమోసి ఆయనకు రుణం తీర్చుకున్నారు.రిరి

## ఏపీలో వైసీపీని మామూలుగా కొట్టలేదు : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్రలోనూ అలాగే మూడోసారి మహా యుతి సర్కారు రావాలని కోరారు. బల్లార్పూర్ అభివృద్ధి కోసం ముంగంటివార్‌ని గెలిపించాలని ప్రజలందరినీ కోరుతున్నట్లు చెప్పారు. "నా పిల్లలు ఇద్దరితో నేను మరాఠీలో మాట్లాడుతాను, భాష మీద గౌరవంతో నేర్చుకున్నాను. విదేశీ భాషలు నేర్చుకునే మనం, మన సరిహద్దు రాష్ట్రాల భాషలు నేర్చుకోవాలి కదా. కనీసం 5 ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలి. మన భాష, సంస్కృతిని నేర్చుకోవాలి" అని పవన్ కల్యాణ్ చెప్పారు. "నేను ఆంధ్రలో మార్పు తీసుకొచ్చి చూపించాను, వైసీపీని ఓడించలేరు అంటే ఓడించి చూపించాను. ఇప్పుడు మీరు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధం కావాలి. మహారాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, బల్లార్పూరు అభివృద్ధి చెందాలన్నా, లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా మహారాష్ట్ర ఎదగాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి, ఓట్లు వేయండి, రోడ్లు మీదకు రావాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు. "భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలంటే మహారాష్ట్ర లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందాలి. నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనంలో తమిళనాడు సంస్కృతిని ప్రతిబింబించే సెంగోల్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని స్థాపించేందుకు మీరు అందరూ ఓటు వేయాలి అని కోరుతున్నాను" అని చెప్పారు. "500 సంవత్సరాల ఎదురుచూపులు తరవాత మనకు అయోధ్య రామ జన్మభూమి లో రామ్ లల్లా విగ్రహం ప్రతిష్ఠ జరిగింది. మన బలార్ష ప్రజల అదృష్టం ఆ ఆలయానికి తలుపులు ఇక్కడ టేకుతో తయారు అయ్యాయి" అని తెలిపారు. "జనసేన పార్టీని బలంగా తీసుకెళ్లడంలో మహారాష్ట్ర స్ఫూర్తి కూడా ఉంది. ఒకరు ఛత్రపతి శివాజీ గారు, ఇంకొకరు హిందూ హృదయ్ సామ్రాట్ శ్రీ బాల సాహెబ్ ఠాక్రే గారు. బలాసాహెబ్ ఠాక్రే గారి పుణ్య తిథి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నాను" అని పవన్ చెప్పారు. ధర్మాన్ని రక్షించడానికి ఎన్డీఏను ఎన్నుకోవాలని కోరారు.ద

## తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్నారు: బండి సంజయ్

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ చాలా అమాయకంగా నటిస్తున్నారని, ఆయన నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంభకోణం అంశాల్లో అరెస్టులు జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చెప్పారని... కానీ, కాంగ్రెస్ హైకమాండ్ ను బీఆర్ఎస్ నేతలు కలవగానే కాళేశ్వరం స్కామ్ ఎటు పోయిందో? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి నాటకాలు చేస్తున్నాయని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు సీఎంలు ఉన్నారని... ఒకరు రేవంత్ రెడ్డి, మరొకరు కేటీఆర్ అని చెప్పారు. (రేవంత్, కేటీఆర్) బ్రదర్స్ పాలన కొనసాగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ ఒక విధ్వంసకర పార్టీ అని... ఆ పార్టీని నిషేధించాలని అన్నారు. బీఆర్ఎస్ ను నియంత్రించాల్సిన బాధ్యత రేవంత్ పై ఉందని... ఆయన అసమర్థత వల్లే బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు.

## మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ 'జై తెలంగాణ' నినాదం

మొదటి పేజి తరువాయి

నినాదం చేశారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్ బీజేపీ తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పర్యటించిన ప్రాంతాల్లో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉండటాన్ని గుర్తు చేశారు.

**తెలంగాణ పోరాటాల గడ్డ**

"మీ అందరిలో చాలా మంది పక్కనే ఉన్న తెలంగాణ నుంచి వచ్చారు. జై తెలంగాణ. మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందో... నాకు ఇష్టమైన పాట మీకు తెలుసుకదా! బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి... ఏ బండి వెనుక పోతవ్ కొడకో నైజాము సర్కారోడ... అలాంటి పోరుగడ్డ తెలంగాణ నుంచి వచ్చారు మీరు. మీరు మహారాష్ట్రలో ఉన్నా తెలంగాణ పోరాట స్ఫూర్తితో గుండెల్లో మరాఠా శౌర్యాన్ని నింపుకొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది" అని పేర్కొన్నారు.

**భారీగా స్పందన..**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించినప్పుడు స్థానికుల నుంచి, అభిమానుల నుంచి భారీ స్థాయిలో హర్షం వ్యక్తమైంది. ఆయన ప్రసంగించినంత సేపూ మంచి స్పందన కనిపించింది.

# జగన్ ఇంచార్జిల విషయంలో మళ్లీ తప్పు చేస్తున్నారా ?

మొదటి పేజి తరువాయి



సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా వైసీపీ ఓటమి పాలు అయింది. సాధారణంగా ఓటమి చెప్పే పాఠాలు జాగ్రత్తగా విశ్లేషించుకుని భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ప్రతీ పార్టీ అడుగులు వేస్తుంది. / వైసీపీ కూడా ఫలితాల మీద సమీక్ష చేసింది. ఎందుకు ఈ తరహా ఫలితాలు వచ్చాయన్న దాని మీద పార్టీలో అంతర్మధనం సాగింది. అయితే దాని తరువాత పార్టీ నిర్మాణం మళ్లీ ఎలా చేయాలన్నది అధినాయకత్వం అన్నీ ఆలోచించుకుని అడుగులు వేస్తుంది అనుకుంటే మాత్రం అలా కాకుండా మళ్లీ గతంలో చేసిన తప్పులనే చేస్తూ పోతోందా అన్న చర్చ అయితే పార్టీలో సాగుతోంది. భారతీయ కుటుంబం విషాదాంతం ఇక చూస్తే పార్టీ నుంచి చాలా మంది కీలక నేతలు బయటకు వెళ్లిపోయారు. వారంతా కూడా పార్టీకి గట్టి నేతలుగా ఉన్నారు. వైసీపీ ఘోర ఓటమి తరువాత వారు పునరాలోచనలో పడి ఈ విధంగా నిర్ణయం తీసుకున్నారు. అయితే అలా వెళ్లిపోయిన వారి ప్లేస్ లో జగన్ బలమైన నాయకులను తెచ్చి పెడితేనే పార్టీకి అక్కడ న్యాయం జరుగుతుంది. కానీ జగన్ మాత్రం డమ్మీ నేతలను అక్కడ పెట్టి ఏదో పార్టీని నడపాలని నడుపుతున్నట్లుగా ఉందని అంటున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీకి ఇదే రకంగా ఘోరమైన పరాజయం ఎదురైనపుడు పార్టీ క్యాడర్ ని ముందు పెట్టి చంద్రబాబు టీడీపీని యాక్టివ్ చేస్తూ ముందుకు సాగిపోయారు అని గుర్తు చేస్తున్నారు. అయితే జగన్ ఆయా నియోజకవర్గాలలో క్యాడర్ అభిప్రాయం తెలుసుకోకుండా ఎవరిని పడితే వారిని నియమిస్తే ఎలా అన్నది వైసీపీలో ఒక చర్చగా సాగుతోంది. ప్రస్తుతానికి కొంత సైలెంట్ గా ఉన్నా ఎన్నికల సమయానికి బలమైన నేతలనే ఇంచార్జిలుగా పెడితేనే పార్టీకి ఊపు గెలుపు హుషార్ వస్తుందని అంటున్నారు. అలా కాకుండా డమ్మీ నేతలను పెడితే మాత్రం అసలుకే ఎసరు వస్తుందని హెచ్చరిస్తున్నారు. అయితే జగన్ కి రాజకీయంగా అనుభవం లేదు కాబట్టి హెలికాప్టర్ నుంచి డ్రాప్ చేసినట్లుగా నేతలను పై నుంచి దిగుమతి చేస్తున్నారు అని అంటున్నారు. అంటే అధినాయకత్వమే నిర్ణయం ఒకటి తీసుకుని నాయకులను డంప్ చేస్తోంది అని అంటున్నారు. దీని వల్ల లీడర్ కి క్యాడర్ కి మధ్య గ్యాప్ అలాగే ఉండి పార్టీకి మేలు కంటే కీడే ఎక్కువగా జరుగుతుందని అంటున్నారు. ఈ విధంగా తన కోటరిలో కొందరు రాజకీయ సలహాదారులను పెట్టుకుని పార్టీని నడుపుతున్నారు అని అంటున్నారు. నిజానికి ప్రతిపక్షంలో పార్టీ ఉన్నపుడు అసలైన దూకుడు ఉండాలి. జనాలకు ఎప్పటికపుడు రీచ్ అయ్యేలా పార్టీ ఉండాలి. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సమస్య వచ్చినా గట్టిగా స్పందించేలా ఉండాలి. కానీ జగన్ చేస్తున్నది వేరుగా ఉంది అని అంటున్నారు. ఆయన ఇంచార్జిలను వేస్తున్నామా లేదా అన్నది మాత్రమే చూస్తున్నారా అన్న డౌట్లు కూడా వస్తున్నాయి. వేసిన వారు ఎంతవరకూ పార్టీకి పనికి వస్తారు అన్నది ఆయన ఆలోచించి చేయాల్సి ఉందని అంటున్నారు. పార్టీ అంటే జగన్ ఒక్కరే కారని, ఆయన ఇమేజ్ మాత్రమే సరిపోదని 2024 ఎన్నికలు నిరూపించాయని అంటున్నారు. అయితే ఆ అనుభవాలను గుణపాఠాలుగా చూడకుండా ప్రజలు చంద్రబాబుని కేవలం ఆయన మభ్యపెట్టిన హామీలను చూసి మాత్రమే ఎన్నుకున్నారని ఎపుడు ఎన్నికలు వచ్చినా మేమే గెలుస్తామని అతి విశ్వాసంతో కూడిన భ్రమలతో పోతే మాత్రం ఇబ్బంది అవుతుందని అంటున్నారు. పార్టీకి ఇపుడు ధీటైన నాయకులు కావాలని అంటున్నారు. కాస్తా ఆలస్యం అయినా ఆచీ తూచీ క్యాడర్ మెచ్చేలా జనంతో మమేకం అయ్యేలా నేతలను నియమిస్తే ఫ్యాన్ జోరు అందుకుంటుందని అంటున్నారు. కానీ వైసీపీలో జగన్ కి సలహాలు ఇస్తున్న వారు కూడా సరైన దిశగా పార్టీని నడిపించేలా ఇవ్వడం లేదా అన్న డౌట్లు అయితే వస్తున్నాయి. మొత్తం మీద చూస్తే మాత్రం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు వేస్తున్న స్టెప్స్ అన్నీ కలసి పార్టీని ఇబ్బందులలో పెడతాయా అన్నదే ఒక చర్చగా ఉంది అని అంటున్నారు.

# అధిష్టానం పై తిరుగుబాటు దిశగా తెలుగు తమ్ముళ్లు

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోరాడిన ధూళిపాళ్ల చివరకు జైలు పాలైన సందర్భాలు లేకపోలేదు. మరోపక్క వైయస్సార్ ప్రభుత్వం సంగ%శీ% డెయిరీని ఆక్రమణ చెయ్యాలని చూసిన ప్రభుత్వంపై అభిమన్యుడిలా పోరాడి సాధించుకున్న ఏకైక వ్యక్తి ధూళిపాళ్ల. అటువంటి ఎదురులేని నాయకునికి అధిష్టానం పదవుల్లో సముచిత స్థానం కల్పించలేకపోవటం తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము సైతం అన్నట్లు తెలుగు మహిళ నాయకులు కూడా తమ నిరసన గళాన్ని విప్పుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ వర్గాలు సామాజిక మాధ్యమాల వేదికగా అధిష్టానం పై తమ వ్యతిరేక గళాన్ని వినిపిస్తున్నారు. ధూళిపాళ్లకు సముచిత స్థానం కల్పించాలని ఇప్పటికే నియోజకవర్గస్థాయి అధికార ప్రతినిధి తన పదవికి రాజీనామా చేశారు. ముందున్న రోజుల్లో పొన్నూరు నియోజకవర్గంలో ధూళిపాళ్ల కు మద్దతుగా అన్ని వర్గాల తమ్ముళ్లు తమకు పార్టీ ఇచ్చిన పదవులను త్యాగం చేస్తారనటం సందేహం లేదు. మరోపక్క సంగం డెయిరీ కారణంగానే ధూళిపాళ్లకు పదవి దక్కలేదని నియోజకవర్గంలో బహిరంగంగానే చర్చ జరుగుతుంది. సంగం డెయిరీ ఉన్నంత మాత్రాన ధూళిపాళ్లకు పదవి ఇవ్వరా!.. అని అధిష్టానాన్ని తెలుగు తమ్ముళ్లు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. సంగం డెయిరీ ని మరో నాయకుడికి కట్టబెడితే క్యాబినెట్ హోదా కల్పిస్తామన్నట్లు అధిష్టానం ఆలోచన చేస్తున్నట్లు పట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సంగం డెయిరీ నీ ధూళిపాళ్ల వదిలేది లేదు ఆయనకి పదవి లేదు అంటూ ప్రతిపక్ష వర్గం ఓ సమావేశంలో విమర్శించారు. ధూళిపాళ్ల కు పదవి దక్కేవరకు తమ గళాన్ని కొనసాగించి అధిష్టానం మెడలు వంచైనా ఆయనకు పదవి ప్రకటించే వరకు బహిరంగ విమర్శలు తప్పవని అధిష్టానాన్ని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు.

## డప్పు దరువుల మధ్య మోదీ -మోదీ నినాదాలు.. నైజీరియాలో ఘన స్వాగతం!



న్యూఢిల్లీ : మూడు దేశాల పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి విడతగా నైజీరియా రాజధాని అబుజా చేరుకున్నారు. ప్రధాని మోదీ అబుజా చేరుకోగానే అక్కడ ఉన్న భారతీయ ప్రవాసులు ఆయనకు డప్పువాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మోదీ-మోదీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బాలికలు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. భారత కమ్యూనిటీ ప్రజల శుభాకాంక్షలను ప్రధాని మోదీ స్వీకరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన భారతీయ సమాజానికి చెందిన ప్రజలు తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా కొందరు ప్రధాని మోదీ ఆటోగ్రాఫ్ కూడా తీసుకున్నారు. ప్రధాని మోదీ రాకతో ప్రవాస భారతీయ వర్గాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. వలస సంఘంలోని చాలా మంది సభ్యులు భారతీయ జెండాలను పట్టుకుని ఉత్సాహంగా 'భారత్ మాతా కీ జై' అని నినాదాలు చేయడం కనిపించింది. ప్రధానమంత్రిని కలవడం చాలా ఉత్సాహంగా ఉందని భారతీయ ప్రవాస సంఘం సభ్యుడు గిరీష్ జయకర్ సంతోషం వ్యక్తం చేశారు. నైజీరియాలో ప్రధాని మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. 15 సంవత్సరాల తర్వాత భారత ప్రధాని నైజీరియాకు వచ్చారు. భారత్-నైజీరియా సంబంధాలు మెరుగుపడాల్సిన అవసరం ఉన్నందున ప్రధాని మోదీపై మాకు భారీ అంచనాలు ఉన్నాయి. ఆయన పర్యటన కొన్ని అర్థవంతమైన ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నారు. తాను వేసిన డ్రాయింగ్ చాలా బాగుందని ప్రధాని మోదీ చెప్పారని భారతీయ ప్రవాస సభ్యురాలు రీతూ అగర్వాల్ తెలిపారు పెన్ను తీసుకుని తన చిత్రంపై సంతకం చేశారని తెలిపారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నైజీరియా చేరుకున్నారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని నరేంద్ర మోదీ నైజీరియాలోని అబుజా చేరుకున్నారు. ఫెడరల్ క్యాపిటల్ టెరిటరీ మినిస్టర్ నెసోమ్ ఎజెన్‌వో వైక్ ఘన స్వాగతం పలికారు. అబుజాకు చెందిన 'కీస్ టు ది సిటీ'ని ఆయన ప్రధానికి అందించారు. ప్రధానమంత్రి ఇచ్చిన విశ్వాసం, గౌరవానికి ప్రధాన చిహ్నం. విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా దేశంలో ప్రధానికి స్వాగతం పలికిన చిత్రాలను షేర్ చేసింది.టినుబు మాజీపై వచ్చిన పోస్ట్‌పై ప్రధాని మోదీ స్వయంగా స్పందించారు. అందులో నైజీరియా అధ్యక్షుడు భారత ప్రధానికి స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ద్వైపాక్షిక చర్చల్లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు, ముఖ్యమైన రంగాల్లో సహకారాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని టినుబు తన పోస్ట్‌లో తెలిపారు. ప్రధాని మోదీ, నైజీరియాకు స్వాగతం. ట్విట్టర్‌లో తన అధికారిక హ్యాండిల్ నుండి నైజీరియా అధ్యక్షుడి పోస్ట్‌కు ప్రతిస్పందిస్తూ, ప్రధాని మోదీ తన రాకపై విమానం దిగి, విమానాశ్రయంలో ప్రముఖులు, ప్రజలను పలకరిస్తున్న చిత్రాలను పంచుకున్నారు. ప్రెసిడెంట్ టినుబుకు ధన్యవాదాలు అని పోస్ట్‌లో తెలిపారు. కొంతకాలం క్రితం నైజీరియా చేరుకున్నారు. సాదర స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు. ఈ పర్యటన మన దేశాల మధ్య ద్వైపాక్షిక స్నేహాన్ని మరింతగా బలోపేతం చేస్తుంది. తర్వాత, అబుజాలో తనకు స్వాగతం పలికిన చిత్రాలను ప్రధాని మోదీ పంచుకున్నారు. నైజీరియాలోని భారతీయ సమాజం ఇంత ఆత్మీయంగా, ఉత్సాహంగా స్వాగతం పలకడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. మరో పోస్ట్‌లో, నైజీరియాలో, మరాఠీకి శాస్త్రీయ భాష హోదా ఇవ్వడం పట్ల మరాఠీ సమాజం సంతోషం వ్యక్తం చేసింది. వారు తమ సంస్కృతి మూలాలతో ఎలా అనుసంధానించి ఉండటం నిజంగా అభినందనీయం. గత నెలలో కేంద్ర కేబినెట్ క్లాసికల్ హోదాను మంజూరు చేసిన అనేక భాషలలో మరాఠీ కూడా ఉంది. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో ప్రధాని మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నైజీరియా, బ్రెజిల్, గయానాలో ఐదు రోజుల పర్యటనలో ఉన్నారు. నైజీరియా నుంచి బ్రెజిల్ వెళ్లనున్నారు. బ్రెజిల్‌లో జరిగే 19వ జీ20 సదస్సులో ట్రోయికా సభ్యునిగా పాల్గొననున్నారు. నవంబర్ 18-19 తేదీలలో రియో డి జెనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే నాయకులలో మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మరియు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తదితరులు ఉన్నారు. బ్రెజిల్ మరియు దక్షిణాఫ్రికాతో పాటు భారతదేశం %+%20 ట్రోకాలో భాగం. తన పర్యటన మూడవ చివరి దశలో, మోదీ నవంబర్ 19 నుండి 21 వరకు అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు గయానాలో పర్యటించనున్నారు. 50 ఏళ్ల తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి.

## మళ్లీ అట్టుడుకుతున్న మణిపూర్... సీఎం బీరెన్‌సింగ్ నివాసంలోకి నిరసనకారుల చొరబాటు యత్నం

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి అ ట్టుడుకుతోంది. జిరీబామ్ జిల్లాల్లో భద్రతా బలగాలు, కుకీ తెగకు చెందిన సాయుధ మిలిటెంట్ల మధ్య సోమవారం ఎదురు కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది సాయుధ కుకీలు చనిపోయారు. ఈ హింసాత్మక ఘటన తర్వాత కనిపించకుండా పోయిన ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తుల మృతదేహాలు 'బరక్' అనే నదిలో కనిపించాయి. దీంతో ఒక్కసారిగా నిరసనలు చెలరేగి పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.

సీఎం నివాసంపై దాడి యత్నం..

సాయుధ మిలిటెంట్ గ్రూపులపై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సివిల్ సొసైటీ గ్రూపులు పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపునిచ్చాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కూర్చొని పరిష్కారాన్ని చూపాలంటూ 24 గంటల అల్టిమేటం విధించాయి. ఈ మేరకు శనివారం సాయంత్రం మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ నివాసంలోకి ఆందోళనకారులు చొరబడేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్‌ను ప్రయోగించాల్సి వచ్చింది. మరో ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై కూడా నిరసనకారులు దాడి చేశారు. దీంతో మణిపూర్‌లో మళ్లీ అశాంతి నెలకొంది. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఈ సంక్షోభాన్ని నివారించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని మైతేయి తెగ పౌర హక్కుల సంఘం ప్రతినిధి ఖురైజం అథౌబా అన్నారు. మణిపూర్ ప్రజలు సంతృప్తి చెందే చర్యలు తీసుకోకుంటే నిరసనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని సాయుధ సమూహాలపై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అమలు చేస్తున్న సాయుధ బలగాల (ప్రత్యేక అధికారాలు) చట్టం 'ఏఎఫ్ఎస్‌పీఏ'ని కూడా ఉపసంహరించుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. భద్రతా దళాలకు విస్తృత అధికారాలను కల్పిస్తున్న ఈ చట్టంపై మణిపూర్ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివాదాస్పద ఈ చట్టాన్ని సమీక్షించి, ఉపసంహరించుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. కాగా గతేడాది మే నెల నుంచి మణిపూర్‌లోని కుకీ, మైతేయి తెగల మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే.

## రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా ? : కేటీఆర్



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో పాలన అనేది ఒకటి ఉంటే కదా..? ఇంతకంటే దిక్కుమాలిన ప్రకటన ఇంకోటి ఉంటదా అంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వ పాలన పట్ల ఏఐసీసీ సంతృప్తి చెందిందంటూ పీసీసీ చీఫ మహేష్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను తప్పుబట్టారు. ఇంతకీ ఎందుకు.. ఏఐసీసీకి అంత సంతృప్తి ? తెలంగాణ రైతులకు సంకెళ్లు వేసినందుకా అని కేటీఆర్ ప్రశ్నించారు. అమాయకులైన అన్నదాతలను జైలులో పెట్టినందుకా అని, కొడంగల్ లో బలవంతంగా భూములు గుంజుకున్నందుకా ? అని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను బలిపశువులను చేస్తున్నందుకా లేక మూసీ ప్రాజెక్టులో భాగంగా వేల ఇళ్ల కూల్చివేతకు సిద్ధమైనందుకా అని నిలదీశారు. హైడ్రా పేరిట పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకా, ఏడాది కావస్తున్నా గ్యారెంటీ కార్డును పాతాళంలో పాతిపెట్టినందుకా అని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలును గాలికి వదిలేసినందుకా లేక తెలంగాణ ప్రగతికి బ్రేకులు వేసి.. ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా అని, సంక్షేమానికి సమాధి కట్టి.. అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేసినందుకా అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణలోని సకల రంగాలను.. సబ్బండ వర్గాలను దగా చేసినందుకా.. మొత్తంగా తెలంగాణను ఆగం చేసినందుకా..మీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అంతటి సంతృప్తి ? అని నిలదీశారు. ఢిల్లీకి అందుతున్న వేల కోట్ల మూటలు చూసి మీరెంత మురిసిపోయినా.. మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రిని.. గ్యారెంటీ కార్డు ఇచ్చి గారడీ చేసిన కాంగ్రెస్ పార్టీని చూసి, నాలుగు కోట్ల తెలంగాణ సమాజం మాత్రం రగిలిపోతోందని, కనికరం లేని కాంగ్రెస్ పాలనకు కర్రుగాల్చి వాతపెడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. కేటీఆర్ తన మరో ట్వీట్ లో మీరు తెలంగాణలోని మహిళలకు నెలకు రూ. 2,500లన 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారంటూ రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్వీట్ చేశారు. ఇప్పటికి దాదాపు 350 రోజులైందని, మీరు చెప్పిన హామీ అమలు కోసం తెలంగాణలోని 1.67 కోట్ల మంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ఈ మోసపూరిత వాక్చాతుర్యంతో మీరు, మీ పార్టీ విసిగిపోలేదా? అని ప్రశ్నించారు.

## కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు కి నివాళులర్పించిన ఎటపాక తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు



ఎటపాక నవంబర్ 17జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సోదరులు అయినా కీర్తిశేషులు రామ్మూర్తి నాయుడు నిన్న ఉదయం మరణించినారు. నారా రామ్మూర్తి నాయుడు మరణానికి ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు పాటి సంపత్ మాట్లాడుతూ , రామ్మూర్తి నాయుడు మరణం పార్టీకి తీరంలోటు అని ,ఈయన 1994- 99 వరకు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేసి ఆ నియోజకవర్గానికి అనేక అభివృద్ధి పనులు చేశారని అని అన్నారు. ఈయన మరణం పట్ల ఏటపాక తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ సరిహద్దు ఎంకన్న, మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు నలజాల శ్రీకాంత్ ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, బండారుపల్లి హరినాథ్ బాబు, సిరా రాము, మర్లపాటి వెంకన్న , పాలడుగు నవీన్ , లంక హరీష్ పాటి నాగమణి, పాటి రూప, కుమారి, దుద్దుకూరు రాము ,దాడి ప్రవీణ్, గారపాటి శాంతారావు పుట్టి ఆంజనేయులు, గారపాటి శ్రీమతి, పుట్టగు0ట కిషోర్ , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాయి బాబా గుడి వార్షికోత్సవం

### భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు



రాజవొమ్మంగి, నవంబర్ 17 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక సాయి బాబా గుడి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని తొలుత శనివారం బాబా వారి చిత్రపటాన్ని పల్లకి పై గ్రామ పురవీధుల్లో భజనలు కీర్తనలతో ఊరేగించారు ఆదివారం బాబా వారికి వేకువజామున నుంచి పాలాభిషేకం పుష్పాభిషేకాలతో ఆలయ అర్చకులు భానుమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా బాబా వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు భక్తులు రద్దీ దృశ్యా ఆలయ కమిటీ సభ్యులు బాబా వారి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అనంతరం మధ్యాహ్నం 12 గం.ల నుంచి భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో తూపాటి వీర్రాజు,మాడా వెంకటేశ్వరరావు,బివిఎస్ఎన్ గుప్తా,ముప్పన సావిత్రి,పైడా లక్ష్మీ,కుమారి తదితరులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నారా రామ్మూర్తి నాయుడుకి నివాళులర్పించిన రాజవొమ్మంగి తెదేపా శ్రేణులు



రాజవొమ్మంగి, నవంబర్ 17 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు శనివారం అనారోగ్యం కారణంగా మరణించడంతో వారి అకాల మృతిని చింతిస్తూ స్థానిక తెదేపా శ్రేణులు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో పెద్దిరాజు మాట్లాడుతూ 1994-1999 లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పని చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,సీనియర్ నాయకులు షేక్ బాబ్జీ,జెడ్పీ స్కూల్ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,వెచ్చం లోవరాజు,మాకిరెడ్డి ప్రసాద్,విజయ్,ప్రకాష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ అమ్మినేని లక్ష్మయ్యకు ఘన నివాళి



రేపల్లె నవంబర్ 17 జనం రిపోర్టర్ : సిపిఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ అమిరినేని.లక్ష్మయ్య గారి సంతాపసభ...తొలితరం కమ్యూనిస్టు నేతలలో ఆదర్శప్రాయుడు కామ్రేడ్ లక్ష్మయ్య గారికి నివాళ్ళు... నల్లూరిపాలెం గ్రామంలో అమిరినేని.లక్ష్మయ్య గారి స్వగృహం వద్ద నిర్వహించినా సంతాపసభలో ముందుగా పలువురు సిపిఎం నేతలు,మరియు కుటుంబసభ్యులు పూలమాలవేసి నివాళు లర్పించినా అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్. మణిలాల్ మాట్లాడుతూలి నల్లూరిపాలెం గ్రామంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి సిపిఎంలో క్రమశిక్షణగా కొనసాగుతూ తుదిశ్వాసవిడిచే వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా లక్ష్మయ్య గారు నిరంతరం సిపిఎం ఆశయాలను ప్రజల్లో ప్రచారం చేశారాని అన్నారు.చనిపోయిన తర్వాత కూడా కమ్యూనిస్టులు మాత్రమే సమాజం గుర్తు పెట్టుకుంటుందని నేడు సమాజంలో రోజువారి ప్రజల జీవనంలో అనేక సమస్యలు వస్తుంటే అధికారం ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలే ఏజెండాగా కమ్యూనిస్టులు మాత్రమే ప్రజలకు అండగా నిలబడుతున్నారని అటువంటి సిపిఎం పార్టీతో అనేక ఉద్యమాలలో లక్ష్మయ్య గారు పనిచేశారని,రేపల్లెప్రాంత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు కామ్రేడ్ కొరటాల, మోటూరి హనుమంతరావు గారులతో పాటు కలిసి రైతాంగ సమస్యలు, నల్లూరిపాలెం ప్రాంతంలో దళితులు, వ్యవసాయ కూలీలు సమస్యల మీద పార్టీతో పాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజలా కోసం పనిచేశాడు,తన కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తన చుట్టూ ఉండే ప్రజలకు నిరంతరం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం గురించి,కమ్యూనిస్టులు ఆశిస్తున్నా సమ సమాజం సోషలిజం గురించి ప్రచారం నిర్వహించేవాడు అని అన్నారు,ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని అన్నారు.కుటుంబ సభ్యులు కుమారుడు అమిరినేనీ. బసవపున్నయ్య,నల్లూరుపాలెం శాఖ కార్యదర్శి డి.బాబురావు,సిపిఎం నేతలు కెవి.లక్ష్మణరావు,కె.రమేష్, జి.ధర్మరాజు బి.ఆగస్టిన్ నల్లూరిపాలెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

## బీజేపీ సభ్యత్వ నమోదు పై కార్యశాల



బాపట్ల /నవంబర్ 17(జనం రిపోర్టర్): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుపై ఆదివారం కార్య శాల నిర్వహించారు.కర్లపాలెం గ్రామంలోని శ్రీరామ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు,క్రియాశీల సభ్యత్వాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు కొక్కిలి గడ్డ.శ్రీనివాసరాజుమండల అధ్యక్షుడు పిట్టు.సాంబశివ రెడ్డి,జిల్లా ఎన్నికల సహ అధికారి రాం పల్లి జగన్నాథ శాస్త్రి,మండల రిటర్నింగ్ అధికారి పరిమి సాయి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి.భావన్నారాయణ,జిల్లా కోశాధికారి అద్దంకి.భవాని శంకర్,అసెంబ్లీ కన్వీనర్ మణి.యాదవ్, ,శీలం రమేష్ రెడ్డి,పీట్టు వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో కొక్కిలిగడ్డ కు మొండి చేయి....!

### చిన్ననాటి నుంచే సంఘ్ పరి వార్ తో ప్రయాణం

### బిజెపి బలోపేతం కోసం అవిరళ కృషి

### మత్స్య కార రంగ అభ్యున్నతి నిరంతర పోరాటాలు

### జిల్లాలో భారత వికసిత యాత్ర విజయవంతానికి పాటుపడిన నాయకుడు





**/నవంబర్ 17(జనం రిపోర్టర్):** నాలుగు దశాబ్దాలపైగా సంఘ్ పరివార్ తో సుదీర్ఘ ప్రయాణం, 35 సంవత్సరాలుగా బిజెపి కార్యకర్తగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన బాపట్ల జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కలి గడ్డ శ్రీనివాస రాజుకు ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపించింది. మత్స్యకార కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి సంఘ పరివార్ సిద్ధాంతాలపై ఆకర్షితుడై అనేక ప్రజాసేవ, సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టిన కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు కు పదవి దక్కకపోవడంపై మత్స్యకారుల వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల విద్యనభ్యసించే రోజుల్లో జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడుగా ఘనత సాధించిన కొక్కిలి గడ్డ శ్రీనివాసరాజు ప్రభుత్వ ఉద్యోగానికి వెళ్లకుండా తమ సమాజం కోసం జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నాయకుడు. ఎన్నో ఒడిదొడుకులు ఎదురైన మొక్కవోని ధైర్యంతో భారతీయ జనతా పార్టీ అంతగా లేని కాలంలోనే అనేక త్యాగాలు పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది. 1991లో పార్టీ పిలుపు మేరకు అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి భారత సమైక్యత యాత్రలో పాల్గొన్న నేపథ్యం కొక్కి లిగడ్డ శ్రీనివాసరాజు ది. 1992 డిసెంబర్ 6న అయోధ్య కరసేవలో ప్రాణాలకు తెగించి పాల్గొన్న వీరత్వం ఆయన సొంతం. అప్పటినుంచి నేటి వరకు పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు త్యాగాలు చేయాల్సిన పరిస్థితి ఆయనది. 2014 సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం రేపల్లె నియోజకవర్గం మొత్తం తిరిగి వారి విజయానికి పనిచేశారు. భారత వికసిత యాత్ర విజయవంతానికి పాటుపడిన నాయకుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారత వికసిత యాత్ర విజయవంతానికి కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు ఎంతో పాటు పడ్డారు. రేపల్లె బాపట్ల ఇన్చార్జిగా అధికారులను పార్టీ శ్రేణులను ప్రజలను ఏకం చేసి అనేక సభలు పెట్టారు. 52 రోజులు సుదీర్ఘకాలం లో 110 గ్రామాలు 12 మండలాల్లో నిర్వహించిన 110 సభల్లో కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే అర్హులైన ప్రజల వద్ద ఆయా పథకాలకు అర్జీలు స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు అందించారు. 2024 ఎన్నికల్లో బాపట్ల, రేపల్లె, శాసనసభ కు పోటీ చేసిన ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం ఆయన కృషి చేశారు. రెండు నియోజకవర్గాల్లో ఓబీసీ వర్గాల ప్రజలను ఏకం చేసి పార్టీ గెలుపుకు పని చేశారు. అలాగే జిల్లాలోని మత్స్యకారులందరికి



ఏకతాటిపై నడిపించి ఉమ్మడి అభ్యర్థుల విజయంలో కీలక భూమిక పోషించారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఇంతకాలం పార్టీ బలోపేతం కోసం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సుదీర్ఘకాలం సేవ చేసిన కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజుకు నామినేటెడ్ పదవి దక్కుతుందని ఆయన వర్గాల ప్రజలు అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. తమ వాడు నాయకునిగా ఉంటే తమకు మరింత మేలు, మంచి జరుగుతుందని వారు ఆశించారు. కానీ అధిష్టానం వారి ఆశను నిరాశ చేసింది. వారి ఆశలపై నీళ్లు చెల్లిందని ఆయా వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాయకుడు పార్టీ కోసం అభ్యర్థుల విజయం కోసం రేయింబగళ్లు కష్టపడి పని చేస్తే తమ వర్గానికి కనీసం ఒక్క పదవి కూడా ఇవ్వకుండా ఇలా చేయడం సరికాదని ఆందోళన చెందారు. కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు సుదీర్ఘకాలంగా మత్స్యకారులకు అండగా ఉంటూ ప్రభుత్వం ద్వారా వారికి వచ్చే పథకాలు అందేలా కృషి చేశారు. ఎక్కడైనా వారికి అన్యాయం జరిగితే అక్కడ ఆయన ముందుండి మత్స్యకారులకు రావాల్సిన హక్కులను పథకాలను పోరాటం చేసి సాధించుకున్నారు. శ్రీనివాసరాజుకు బాపట్ల జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకారుల వర్గాలతో అనుబంధ సంబంధాలు ఉన్నాయి. కావున రేపు ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో మత్స్యకార కుటుంబాలకు ఉపయోగపడే ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఆయనకు ఇచ్చి మత్స్యకారులకు తగు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో తామంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో కరాటే పోటీల్లో బంగారు పథకాలు అందుకున్న ఒంగోలు చిన్నారులు



పొదిలి **/నవంబర్ 17(జనం రిపోర్టర్):** రాష్ట్రస్థాయి టైక్వాండో కరాటే పోటీల్లో బంగారు పథకాలు అందుకున్న ఒంగోలు చిన్నారులు... ఆంధ్రప్రదేశ్ టైక్వాండో ఫెడరేషన్ ఒంగోలు నగరంలోని షాదిఖానాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ఒంగోలు నగరంలోని బిలాల్ నగర్ కి చెందిన ముగ్గురు చిన్నారులకు వివిధ కేటగిరీల్లో బంగారు పథకాలు గెలుపొందారు షేక్ సాధియా ఐమన్ పదకొండు సంవత్సరాల కేటగిరీ , షేక్ సుమయ్యా తబస్సుం పది సంవత్సరాల కేటగిరీలో, ఆదిల్ మాలిక్ ఆరు సంవత్సరాల కేటగిరీలో వివిధ జిల్లాలనుంచి వచ్చిన బాల బాలికలతోబ కరాటే పోటీలలో పాల్గొని ముగ్గురూ బంగారు పతకాలు సాధించటం గర్వంగా భావిస్తున్నామని పిల్లల తల్లిదండ్రులతో పాటు వారికి కరాటే ట్రైనర్ అయిన పఠాన్ అయ్యూబ్ ఖాన్ ఆనందం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి టైక్వాండో కరాటే పోటీలు నిర్వహించిన ఆర్గనైజర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆత్మ రక్షణ కోసం టైక్వాండో ఎంతగానో ఉపయోగపడుతుందని శరీర దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వానికి టైక్వాండో మార్షల్ ఆర్ట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ బంగారు పథకాలు సాధించిన ముగ్గురు చిన్నారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనేక ముస్లిం సంఘాల నాయకులు కూడా బాల బాలికలు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఒంగోలు నగర నీకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు బంగారు పతకాలు సాధించడం గొప్ప విషయమని వారికి అభినందనలు తెలియజేశారు..

## అయ్యప్ప స్వామి మాలధారులకు అల్పాహార వితరణ.



నందలూరు, నవంబర్ 17, జనం రిపోర్టర్ : హైదరాబాదు నుండి శబరిమలకు అయ్యప్ప స్వామి దర్శనం కోసం సుదూర పాదయాత్ర చేస్తూ వెళుతున్న అయ్యప్ప స్వామి మాల ధారణ భక్త బృందం ఇవాళ నందలూరు కు చేరుకొన గా వారికి మన్నెం దేవి, మన్నెం రామమోహన్, (ఎస్ ఐ ఆఫ్ స్పెషల్ పోలీస్) దంపతులు భక్త బృందం వారికి అల్పాహార వితరణ చేయటం జరిగింది. అంతే కాకుండా మార్గమధ్యంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి మందులను ఈగ మధుసూదన్ రెడ్డి ( హెల్త్ డిపార్ట్మెంట్) అందజేయటం జరిగింది.

## 2,3వ వార్డుల్లోపండగ వాతావరణం

## తలపిస్తున్న సభ్యత్వం నమోదు..





పొన్నూరు నవంబర్ 17. జనం రిపోర్టర్: పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణంలోని 2,3 వార్డుల్లో తానికొండ సాయి కుమార్, అడపా శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 220 మందికి సభ్యత్వాలను నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2,3వ వార్డుల నాయకులు, కార్యకర్తలు సభ్యత్వం చేయించుకోవడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పాల్గొన్నారు.

## మిత్రునికుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



హసన్ పర్తి మండలం నవంబర్ 17 జనం రిపోర్టర్: గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ మునిపల్లి గ్రామానికి చెందిన ఉచిత కుమారస్వామి ఇటీవల గుండె పోటుతో మరణించడంతో అతని %బాజ% బ్యాచ్2005 మిత్రులు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికీ మిత్రులందరూ కలిసి 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బరవేన కరుణాకర్, ఉజ్జేతుల రాకేష్, బండి సురేష్, బండి సతీష్, మాదాసి రాజేష్, గడ్డం పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరంలో శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### హాజరై స్వామివారిని దర్శించుకున్న జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 17: జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ప్రారంభించి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమం మొదటిరోజు ఆలయమంతా సర్వాంగ సుందరంగా అలంకరించి కోలాటాలతో స్వామివారి విగ్రహాలను ఊరేగించారు. రెండో రోజు హోమాలు యజ్ఞలు నిర్వహించారు. ఆదివారం నాడు ఆలయ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని





తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో చుట్టుపక్కల ప్రాంత నాయకులు భక్తులు సహాయ సహకారాలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం చేపట్టి పూర్తి చేశామని ఈరోజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బోధ శివ, కొండ్రోతు శ్రీను, సీతానగరం గ్రామంలోని నాయకులు, ప్రజలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నాయకర్ జన్మదిన వేడుకలు



మొగల్తూరు,నవంబరు17.జనం రిపోర్టర్: నరసాపురం శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం మొగల్తూరు ఎస్ఆర్ బంక్ వద్ద జనసేన, టీడీపీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కట్ చేసి అభిమా నులకు పంచారు. నాయకర్ మరిన్ని పదవులు అదిరోహించాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, ముత్యాలపల్లి సర్పంచ్ అడ్డాల రాంబాబు, ఉప సర్పంచ్ మేకల ఆజా, నిప్పులేటి తారకరామారావు, కత్తుల సత్తిబాబు, లక్కు బాబి, దూసనపూడి సత్యనా రాయణ, కోటి, ముక్కు పుల్లయ్య నాయుడు, దొంగ స్వామి, కొప్పాడ నాగరాజు, పులపర్తి శ్రీను, బర్రి ఏడుకొండలు, బొక్కా చంటి, దేశంశెట్టి శ్రీను, దాసరి కృష్ణాజీ, లక్కు శ్రీను, బాలాజీ, కొల్లాటి.వీరాస్వామి , కర్రి వీరా స్వామి, ముక్కు గిరి, మైలాబత్తుల రాంబాబు, దూసనపూడి దొరబాబు, పులపర్తి నానాజీ, అడ్డాల రాంబాబు, వెలిది పుల్లారావు, కొల్లాటి భోగరాజు, డిఎస్, , లోకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాగంటి మురళీకృష్ణ జన్మదిన వేడుకలు



మొగల్తూరు,నవంబరు17.జనం రిపోర్టర్: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం మొగల్తూరు ఎస్ఆర్ బంక్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కట్ చేసి అభిమానుల కు పంచారు. చాగంటి. చిన్న మరిన్ని పదవులు అదిరోహించాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, ముత్యాలపల్లి సర్పంచ్ అడ్డాల రాంబాబు, ఎంపీటీసీ దూసనపూడి ఉమామహేశ్వరి దొరబాబు,నిప్పులేటి తారకరామారావు, కత్తుల సత్తిబాబు, ముత్యాల ప్రసాద్, ఆదిమూలం.సతీష్ , నక్కా చంద్రశేఖర్ , దాసరి పండు, ముక్కు గిరి, లక్కు బాబి, లక్కు శీను తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయనికి 20011 రూ విరాళం అందించిన భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కుటుంబం



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 17: జగ్గంపేట మండలం సీతానగరంలో నూతనంగా నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు, రుచి హోటల్ అధినేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా కార్యదర్శి సత్య భారతీ దంపతులు 20011 విరాళం అందించారు. ఆదివారం ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగిన అనంతరం విరాళం ఆలయ కమిటీ పెద్దలు ముత్యాల సత్యానారాయణ (బుజ్జి) కి సొమ్మును అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో హిందూ ధర్మ పరిరక్షణ కోసం మన ప్రాంతంలో ఎక్కడైనా హిందూ ఆలయాలు నిర్మాణం జరిగితే నా వంతు సహాయం అందిస్తానని ప్రతి ఒక్కరూ గోవులను పూజించి ధర్మాన్ని ఆచరించి భగవంతుడికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు హాస్టల్ లను తనిఖీ చేసిన పోలీసులు



కాకినాడ జిల్లా, గండేపల్లి, జనం రిపోర్టర్, నవంబరు 17: గండేపల్లి మండలం లోని రామేశ్వరంపేట గ్రామంలో ఉన్నటువంటి 30 ప్రైవేట్ హాస్టల్ లను జగ్గంపేట సీఐ - సర్కిల్ ఎస్సైలు గండేపల్లి ఎస్ఐ యువీ శివనాగబాబు, జగ్గంపేట ఎస్సై టీ. రఘునాథరావు, కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ వారి యొక్క సిబ్బందితో ఆదివారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులతో మాట్లాడి సిఐ వివరాలు తెలుసుకున్నారు. హాస్టల్లో ఉండే భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించి, వాటి యొక్క పనితీరు కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సెక్యూరిటీ పట్ల తీసుకునే జాగ్రత్తలు వారికి అందించే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఏడిబి రోడ్డుని ఆనుకొని హాస్టల్లో ఉండడంతో విద్యార్థులు కాలేజీకి వెళ్లి, వచ్చే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.. గండేపల్లి మండలంలో సూరంపాలెం, రామేశ్వరంపేట గ్రామాలలో కాలేజీలు, యూనివర్సిటీ, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులంతా ప్రైవేట్ హాస్టల్లో ఉండడంతో హాస్టలను సందర్శించడం జరిగిందని సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. ఈయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు..

## మడకశిర సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్



మడకశిర నవంబర్ 17 జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలా మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గా కరికెర సుధాకర్ ను నియమితులయ్యారు గతంలో ముగ్గురు ముఖ్యమంత్రిలు వైయస్ రాజశేఖర్ ,రోశయ్య , కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ఎమ్మెల్యేగా పనిచేశారు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ను కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సి డబ్ల్యూ సి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పుట్టపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు

## రామగుండం ఎన్టీపీసీ లో 50 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి...



**రామగుండం/నవంబర్ 17(జనం రిపోర్టర్):** రామగుండం ఎన్టీపీసీ యొక్క లెగసీ ఆఫ్ ఎక్సలెన్స్: ఏ నైట్ ఆఫ్ కల్చర్, మ్యూజిక్,శనివారం మైల్‌స్టోన్స్ రామగుండం ఎన్టీపీసీ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రామగుండం యూనిట్ 1 యొక్క 40 సంవత్సరాల నిర్వహణ , ఎన్టీపీసీ యొక్క 50 సంవత్సరాల యొక్క 50 సంవత్సరాల సందర్భంగా, నవంబర్ 2014న తమెగా ఈవెంట్ నిర్వహించబడింది. మహాత్మా గాంధీ స్టేడియం, పర్మనెంట్ టౌన్షిప్ లో అతిథులు జ్యోతి ప్రజ్వలన చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. రామగుండం 40 ఏళ్ల విజయవంతమైన ప్రయాణం పై లేజర్ షో, డ్రోన్ షో ప్రదర్శించారు. అనంతరం 'కాఫీ టేబుల్ బుక్ ఆన్ 40 ఇయర్స్ జర్నీ' ఆవిష్కరణ జరిగింది. ఇక, గణేష్ వందనతో సాంస్కృతిక కోలాహలం ప్రారంభమైంది. ఈవెంట్‌లోని ప్రధాన ఆకర్షణలలో ఒకటైన డ్రోన్ షో అందరినీ విస్మయానికి గురి చేయడంతో ఈవెంట్‌కు పెద్ద ఎత్తున ప్రేక్షకులు వచ్చారు. ఈ ఈవెంట్‌లోని ఇతర ఆకర్షణీయమైన క్షణాలలో స్టార్ పెర్ఫార్మర్లు మహాలక్ష్మి అయ్యర్, వైభవ్ గుప్తా, ఐశ్వర్య పండిట్‌ల ప్రత్యక్ష సంగీత కచేరీ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి సె ఎన్ సీ ఎస్ సీ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్, తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు హెచ్ వేణుగోపాలరావు, పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ , ప్రముఖులందరూ హాజరు కావడం ద్వారా ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బెల్లంపల్లి గడ్డం వినోద్, ఎమ్మెల్యే రామగుండం మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జనక్ ప్రసాద్, మిన్ వేజెస్, అడ్వైజరీ బోర్డు చైర్మన్, రామగుండం కుటుంబ అధినేత కె. ఆర్. పాండు రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డాక్టర్ చిన్మయిదాస్ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు , సెంట్రల్ ఎన్నిసి సభ్యుడు బాబర్ సలీమ్ పాషా , ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ లు డిప్యూటీ జనరల్ మేనేజర్ లు, అడిషనల్ జనరల్ మేనేజర్ లు, పలువురు సీనియర్ అధికారులు. మొత్తం ఈవెంట్ 3000 కంటే ఎక్కువ మందిని ఆకర్షించింది.ఎన్టీపీసీ గురించి రామగుండం:ఎన్‌టిపిసి లిమిటెడ్‌లో భాగమైన ఎన్‌టిపిసి రామగుండం, భారతదేశంలోని తెలంగాణాలో ఉన్న కీలకమైన విద్యుత్ ఉత్పత్తి సౌకర్యం. నాలుగు దశాబ్దాలకు పైగా కార్యాచరణ నైపుణ్యంతో, ఇది దేశంలోని అతిపెద్ద, అత్యంత సమర్థవంతమైన పవర్ ప్లాంట్‌లలో ఒకటి, దక్షిణ భారతదేశ ఇంధన అవసరాలకు గణనీయంగా తోడ్పడుతోందనీ తెలిపారు.






## పొన్నూరులో కాపు వన సమారాధన...




పొన్నూరు నవంబర్ 17. జనం రిపోర్టర్: కాపు సోదరులు తమ ఐక్యతను చాటుకోవడం ద్వారా అన్ని రంగాలలో పురోగాభివృద్ధి సాధించాలని పొన్నూరు మాజీ శాసనసభ్యులు, జనసేన నాయకులు కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా,పొన్నూరు కాపు ఉపాధ్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిలారి వెంకట రోశయ్య మాట్లాడారు.మిగిలిన సామాజిక వర్గాలను గౌరవించుకుంటూనే, సొంత సామాజిక వర్గం అభివృద్ధికై తన పదవీకాలంలో ఎంతో శ్రమకు ఓర్చి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తించానని గుర్తు చేశారు. విద్యారంగంలో అభివృద్ధి సాధించినప్పుడే భవిష్యత్తు ఎంతో శోభాయమనంగా ఉంటుందని, కాబట్టి విద్యాభివృద్ధికి ప్రోత్సాహక పురస్కారాలు అందిస్తున్న ఉపాధ్యాయ సంఘానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత చందు రామారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగార్జున, చందు పూర్ణ చంద్ర రావు, బాపట్ల కాపు ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నాయకులు సూరా విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్ ఠాకూర్ ల చిత్రాపటాలకు వడ్ల అభిషేకం...

### బోనస్ పై ప్రతిపక్ష నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు....

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ....



**రామగుండం/నవంబర్ 17(జనం రిపోర్టర్):** రామగుండం నియోజకవర్గం లింగాపూర్ విలేజ్ రామగుండం, పెద్దంపేట్ గ్రామాల్లో ఆదివారం ఐకేపి సెంటర్ ను ప్రారంభించిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనంతరం పెద్దంపేట్ లో రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్ ఠాకూర్ ల చిత్ర ఫటాలకు వడ్లభిషేకం. సేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...వడ్ల కొనుగోలులో ఒక్క గింజ కట్టింగ్ లేకుండా దాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.. ఐకేపి కేంద్రాల్లో కాని మిల్లుల్లో గాని ధాన్యంలో కోత విధిస్తే వెంటనే నాకు



సమాచారం ఇవ్వాలని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు పది, పన్నెండు కిలోల వరకు వడ్లు కటింగ్ చేశారన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కటింగ్ మాటే ఉండదని స్పష్టం చేశారు. ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాక వారికి వెంటనే రశీదులు ఇవ్వాలని, ఈ ప్రక్రియలో మిల్లర్లకు రైతులకు ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని, ఆధికారులు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు..

పెద్దంపేట్ లో రైతులతో నిర్వహించిన సమావేశంలో రైతుల సమస్యలను తెలుసుకోని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..

రామగుండం మహా నగరంగా ఉన్న మన ప్రాంతం బొందల గడ్డగా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వనిది అని అన్నారు.. రామగుండంకు పూర్వ వైభవం తీసుకురావాలని కొట్లాడుతున్న అని తెలిపారు.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుకు మేలు జరిగేలా చూడాల్సిన బీజేపీ రైతులను నిర్ధాక్షణంగా ట్రాక్టర్లను ఎక్కించి చప్పించి కేసులు పెట్టి రైతులను జైలు పాలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా గతి 10 సంవత్సరాలలో రైతులను ఆదుకున్న పాపను పోలేదని టిఆర్ఎస్ పాలన ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ గారు సంబంధిత అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.




## అంగరంగ వైభవంగా కాపు వన సమారాధన మహోత్సవం

### పార్టీలకతీతంగాకాకినాడ జిల్లాలోని కాపు నాయకులు, కాపు ప్రముఖులు, కాపు కుటుంబాలు హాజరు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 17: స్థానిక గోకవరం రోడ్డులో గల కాపు కళ్యాణ మండపంలో జగ్గంపేట కాపు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు వన సమారాధన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా కాపు కుటుంబాలు హాజరై ఆనందోత్సాహాల మధ్య వన సమారాధన మహోత్సవం నిర్వహించుకుని వన భోజనాలు స్వీకరించారు. టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహాయ సహకారాలతో సాగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, వంగా గీతా విశ్వనాథ్, ఎమ్మెల్సీ అనంత బాబు, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, జనసేన పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు ఇన్చార్జిలు మర్రెడ్డి శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్, వరుపుల తమ్మయ్య బాబు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లాలోని ఎంపీపీలు జడ్పీటీసీలు తెలుగుదేశం, జనసేన, వైసిపి, బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో కాపు కళ్యాణమండపం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. కాపులంతా ఐక్యంగా పోరాడితే మన కుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని కాపులు జై కొట్టిన ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తుందని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కాపులకు ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువ అని ఆవేశం తో పాటు ఆలోచన కూడా చేసి కాపు కులాన్ని మరింత వృద్ధిలోకి తీసుకురావాలని కాపులకు ఆర్థికంగా మరింత ఎదిగేందుకు నా వంతు సహాయం అందిస్తానని అదేవిధంగా పెద్దలు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం లో వన సమారాధన నిర్వహించుకుంటామని అందులో భాగంగా ఈరోజు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో కాపు కులానికి చెందిన అందరు నాయకుల్ని ఒకే వేదిక పైకి తీసుకు రావడం జరిగిందని నేను కాపు కులస్తుడిని వారికి ఏ సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని అదేవిధంగా నాకు అన్ని కులాలు కావాలని వారిని కూడా అన్ని రకాలుగా ఆదుకుంటానని అన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన నూతన పారిశ్రామిక విధానం ద్వారా అనేక రాయితీలు ఇవ్వడం జరుగుతుందని దీనిని వినియోగించుకుని కాపు కులస్తులందరూ మీరు కూడా పారిశ్రామికంగా ఎదగాలని అందులో భాగంగా మల్లిసాలలో 225 ఎకరాలతో పారిశ్రామికవాడ నిర్మిస్తున్నామని ఇందులో అనేక కంపెనీలు రావడం జరుగుతుందని మీరు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఇంతటి చక్కని వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దీనికి బాధ్యతలు తీసుకున్న కాపు యువతకు కాపు సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం కాపు కులస్తులందరూ పాల్గొన్నారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తను బయట వేయకుండా పారిశుద్ధ్య వాహనాలకు , సిబ్బందికి అందించి ప్రజలు సహకరించాలి.....

### ఎమ్మెల్యే ఎం ఎస్ . రాజ్ ఠాకూర్....

**రామగుండం/నవంబర్ 17(జనం రిపోర్టర్):** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తను బయట వేయకుండా పారిశుద్ధ్య వాహనాలకు , సిబ్బందికి అందించి ప్రజలు సహకరించాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ 49. 85 లక్షలతో 8 ఆటో ట్రాలీలు , రూ 39.81 లక్షలతో 5 ట్రాక్టర్లు , రూ 8.40 లక్షలతో మూడు రంగుల చెత్త డబ్బాలు , రూ 6.00 లక్షలతో వీల్ బారో లు కొనుగోలు చేయగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణ లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) సమక్షంలో పచ్చ జెండా ఊపి ఆయన వాటిని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నగరం మార్పు దిశగా పయనిస్తున్నదని త్వరలోనే రామగుండం నగరం ఒక పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన రామగుండం గా రూపుదిద్దుకుంటుందని అన్నారు. రామగుండం నగరంలో పర్యావరణ పరిరక్షణ కొరకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెడి పోయిన పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాలను ప్రవేశపెట్టి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో రామగుండం నగరాన్ని క్లీన్ - గ్రీన్ రామగుండం గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ మాట్లాడుతూ వాహనాల కొరతతో పారిశుద్ధ్య నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా కొత్త వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , పెద్దెల్లి తేజస్విని , నగునూరి సుమలత , శంకర్ నాయక్ , ధాతు శ్రీనివాస్ , సాగంటి శంకర్ , ముస్తాఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , దుబాసి మల్లేష్ , పొన్నం లక్ష్మణ్ , సలీం , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ . రామన్ , అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతుల కల్పించడం , వాటిని నిర్వహించడం , అభివృద్ధి చేయడం వంటి పనుల్లో స్థానిక ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి , ఎన్టిపిసి , ఆర్ ఎఫ్ సి ఎల్ పాలుపంచుకోవాలని రామగుండం నగర శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం మేయర్ బంగి అనిల్ కుమార్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ తో కలిసి వివిధ అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమ క్వార్టర్ల తో పాటు పరిసర డివిజన్ ల లోని ప్రైవేట్ ఇళ్ళల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణ , వీధి దీపాలు తదితర సేవలు అందించాలని అన్నారు. అలాగే సి ఎస్ ఆర్ నిధులు కూడా నగర అభివృద్ధికి కేటాయించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న కూడళ్లలో జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. అడ్డుగా ఉన్న టవర్లు, విద్యుత్ స్తంబాలను తరలించాలని అన్నారు. వారం రోజుల్లోగా ఒక క్రమ బద్ధమైన ప్రణాళిక రూపొందించుకొని నగర పాలక సంస్థ తో సమన్వయం చేసుకొని ఆయా ప్రభుత్వరంగ సంస్థలు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త , పొడి చెత్త గా వేరు చేయడంతో పాటు రీ సైకిలింగ్ కూడా చేయాలని అన్నారు. వీధి దీపాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్త గా ఏర్పాటు చేసిన వీధి లైట్లు వెలగడానికి విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , సింగరేణి ఆర్ జి వన్ , ఆర్ జి టూ అధికారులు వర ప్రసాద్ , జితేందర్ సింగ్ , ఎర్రన్న ఎన్ టి పి సి అధికారులు సూర్య నారాయణ , ప్రవీణ్ చౌదరి , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు వెంకట రెడ్డి , వంశీ కృష్ణ , ట్రాన్స్ కో అధికారులు ప్రభాకర్ , శ్రీనివాస్ , రమేష్ , పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నరాల వైద్య శిబిరం.






పొన్నూరు నవంబర్ 17. జనం రిపోర్టర్: పొన్నూరు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత నరాల వైద్య శిబిరం కి విశేష స్పందన లభించింది. స్థానిక రైస్ మిల్లర్స్ హాలు నందు ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి 140 మంది హాజరు అవగా అందులో 39 మంది ఈ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించారు. అర్హులైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా 2,00,000 రూపాయల ఆపరేషన్ ఉచితం గా ,ప్రయాణ ,భోజన మరియు వసతి కూడా హాస్పిటల్ వారే ఉచితం గా కల్పిస్తామని తెలిపారు. ఆరోగ్య శ్రీ లేని వారికి వైద్యం లో 50% రాయితీ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డాక్టర్లు డా. భార్గవ్, డా. సాయి వైద్య పరీక్షలు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు డా. రవిరకేష్ దేవ్ , సెక్రెటరీ నన్నపనేని బాలకృష్ణ, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ బోడపాటి రామారావు , మేఘనాథ్, పాములపాటి రవీంద్రనాథ్ ,రాధాకృష్ణ, భానుప్రసాద్, కొత్త మాసు రామకృష్ణ, వెలగా వెంకటేశ్వర్లు, కారుమూరి శ్రీనివాస్, రాజేంద్ర చౌదరి మొహమ్మద్ జిలాని మరియు ఇతర సభ్యులు ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి....

### అదనపు కలెక్టర్ డి.వేణు...

**రామగుండం/నవంబర్ 16(జనం రిపోర్టర్):** మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జో బైడెన్‌లాగే ప్రధాని మోదీకి మతిపోయినట్లుంది

ముంబై: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శనివారం ప్రధాని నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగే ప్రధాని మోదీక జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాట్లాడే విషయాలపై మాత్రమే మోదీ తరుచూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్‌మాట్లాడుతూ.. బిడెన్ (81) పొరపాటున ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌గా పరిచయం చేసిన సంఘటనను ప్రస్తావించారు. 'ప్రధానిమోదీ ప్రసంగం విన్నట్లు మా సోదరి ప్రియాంక నాతో చెప్పింది. ఆయన ఆ స్పీచ్‌లో కాంగ్రెస్ ఏం మాట్లాడుతుతోందే దానిపైనే మోదీ మాట్లాడుతున్నారు. నాకు తెలిసి ఆయనకు జ్ఞాపకశక్తి తగ్గిపోయిందేమో.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వస్తే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చారని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తప్పుగా అన్నారు. అతను తన జ్ఞాపకశక్తిని కోల్పోయాడు. అలాగే మన ప్రధాని కూడా జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారు. గత ఏడాది కాలంగా నా ప్రసంగాల్లో రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోందని చెబుతున్నా.. కానీ కాంగ్రెస్ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మోదీ చెబుతున్నారు. దీనిపై ప్రజలు ఆగ్రహిస్తున్నారని తెలిసి ఇప్పుడు ఆయన నేను రాజ్యాంగంపై దాడి చేస్తున్నాను అని అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని రద్దు చేస్తామని లోక్‌సభలో కూడా చెప్పాను. కానీ మోదీ ఇప్పటికీ రాహుల్ గాంధీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబుతున్నారు. అందుకే ఆయన జ్ఞాపకశక్తి కోల్పోయారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తీవ్ర వాయు కాలుష్యం.. హర్యానాలో పాఠశాలలు మూసివేత




**న్యూఢిల్లీ,:** ఢిల్లీని వణికించిన తీవ్ర వాయు కాలుష్యం.. ఇప్పుడు హర్యానాకు చేరింది. హర్యానాలో కాలుష్య విధ్వంసం సృష్టించింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం 5వ తరగతి వరకు పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాఠశాలలు మూతపడనున్నాయి. కేవలం ఆన్‌లైన్ తరగతులు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లకు లేఖ రాసింది. ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో తీవ్రమైన ఏక్యూఐ స్థాయిలు.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రస్తుత పరిస్థితిని సంబంధిత డిప్యూటీ కమిషనర్ అంచనా వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని లేఖలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులను నిర్వహించడానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు. పాఠశాలల మూసివేతపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లు నిర్ణయం తీసుకోవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహిపాల్ దండా తెలిపారు. హర్యానాలోని ఎనిమిది నగరాల్లో ఏక్యూఐ దారుణంగా ఉంది. భివానీ అత్యంత కలుషితంగా మారింది. భివానీతో పాటు, బహదూర్‌ఘర్, సోనిపట్, జింద్, రోహ్‌తక్, కైతాల్, కర్నాల్, గురుగ్రామ్‌లలో గాలి అత్యంత దారుణ స్థితి ఉంది. అలాగే.. రాష్ట్రంలోని 10 నగరాలలో AQI 200-300 మధ్య చేరుకుంది. ఈ క్రమంలో.. ఫరీదాబాద్, గురుగ్రామ్, నుహ్, రోహ్‌తక్, సోనిపట్, రెవారీ, ఝజ్జర్, పానిపట్, పల్వాల్, భివానీ, చర్కీ దాద్రీ, మహేంద్రగఢ్, జింద్, కర్నాల్ జిల్లాల్లో ఆంక్షలు విధించారు. హర్యానాలోని ఎన్‌సిఆర్ జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. జనాలు ఇంట్లో నుండి బయటకు రావడమే కష్టంగా మారింది. గ్రేప్-4ను అమలు చేస్తున్నప్పటికీ పరిస్థితి మెరుగుపడడం లేదు. ఈ క్రమంలో.. వాతావరణం ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు చాలా ప్రమాదకరంగా భావిస్తూ.. పాఠశాలలను ప్రస్తుతానికి మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## రిజర్వేషన్ల పేరుతో రాజకీయం చేసే వాళ్లకు బుద్ధి చెప్పాలి



**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీయే కూటమి అభ్యర్థులకు మద్దతుగా నాందేడ్ జిల్లా పాలజ్ లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలజ్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. బోకర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయ చౌహాన్ ని, సంతుక్రవ్ అంబార్డేని గెలిపించాలని కోరారు. మన ఆశయాలు నెరవేర్చాలంటే ఎన్డీయే కూటమితోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. అలాగే, ఛత్రపతి శివాజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుట్టిన గడ్డపై అడుగు పెట్టడం ఆనందంగా ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎన్డీయే పాలనలో గత 10 సంవత్సరాలుగా సుఖన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ లాంటి ఎన్నో పథకాలు, రోడ్లు, భవనాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందన్నారు. ఇక, మహారాష్ట్రలో రిజర్వేషన్ల పేరుతో రాజకీయం చేసే వాళ్లు ప్రజలను విడగొట్టి బలహీన పరచాలని చూస్తున్నారని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోపించారు. కాగా, నిర్మల్ జిల్లా ముధోల్ తాలూకా కుబీర్ మండలానికి మూడు కిలో మీటర్ల దూరంలోని పాలజ్ గ్రామంలో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభకి భారీగా తెలుగు అభిమానులు హాజరయ్యారు.

## అమిత్ షా, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు..



**న్యూఢిల్లీ,:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది. నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

## జీ -20 సమ్మిట్ కోసం బయలుదేరిన ప్రధాని మోడీ..

### మూడు దేశాల్లో పర్యటన..




**న్యూఢిల్లీ,:** ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న జి20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

# కొసరు గురించే..!




అసలు గురించి నేటి తెలంగాణలో మాట్లాడే గొంతుల్ని వినబడనీయడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రచార హోరులో ఆ సన్నటి గొంతుకలు కప్పివేయబడుతున్నాయి. ఆర్భాటాలు, పటాటోపాలు మెండుగా చేయగలిగే వారికే ప్రాధాన్యత లభిస్తోంది. బూర్జువా మీడియా కథనాలు కూడా ఆ ప్రచారార్భాటంలో మునిగితేలుతున్నాయి. దానికి వంత పాడుతున్నాయి. వాటి చుట్టూనే ప్ర'దక్షిణా'లు చేస్తున్నాయి. ముంజేతి కంకణానికి అద్దమెందుకన్నట్టు, ఈ వారంలో, మరీ ప్రత్యేకంగా మొన్న 12న లగచర్ల ఘటన తర్వాత మీడియాలో చర్చంతా కేటీఆర్ అరెస్టు అవుతాడా? కాడా? పట్నం నరేందర్రెడ్డికి కథ, స్క్రీన్ప్లే, దర్శకత్వం ఆయనేనా? సీన్లోలేని నరేందర్రెడ్డి హైదరాబాద్ కేబీఆర్ పార్కులో ఉదయం వాకింగ్ చేసుకుంటూంటే అరెస్టు చేయడం ఏం న్యాయం? ఇది ఒక చర్చకాగా, రైతుల కోసం తాను జైలుకెళ్లడానికైనా సిద్ధమని కేటీఆర్ వీరంగం వేస్తున్నారు. మహా అయితే (జైల్లో 'చిప్పకూడు' తినిగా వచ్చు) స్లిమ్గా బయటికి వస్తారట. మీడియాలో చక్కర్లు కొడ్తున్న విశేషాలివి. కాని అక్కడ 'అసలు' సమస్య రేవంత్రెడ్డి బ్రదర్స్ కాదు. కేటీఆరో, నరేందర్ రెడ్డో కూడా కాదు. ఫార్మాసిటీ! 'అసలు' సమస్య, మూడు గ్రామాలు లగచర్ల, హకీంపేట, పోలేపల్లి ం రెండు తండాలకి చెందిన 1,274 ఎకరాల 25 గుంటల భూమికి సంబంధించినది. దీని గురించి మాట్లాడుతున్నవారెవరూ? 'ఫార్మా సిటీ' అనే పేరు చూడ్డానికి 'స్టయిల్'గా ఉన్నా, దాని వల్ల వచ్చే జల, వాయు, పర్యావరణ కాలుష్యమెంత? దానిపై 'అసలు' చర్చే లేదు. ఈ 'అసలు' సమస్యలు ప్రధాన మీడియాలో కనపడవు, వినపడవు. ఈ మీడియా మాయాజాల మెంతుందంటే లగచర్ల ఫేమస్ అయినంతగా ఆ ఒక్క గ్రామంలోనే 560 ఎకరాలు ప్రభుత్వ సేకరణ చిట్టాలో ఉందనే విషయం రోజూ పత్రికలు చదివే వారికి సైతం తెలియని విషయం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భూములకు రెక్కలొచ్చి ఆకాశంలో ఎగరబట్టి చాలాకాలం అయింది. సాధారణ ప్రజల నుండి అమాయక గిరిజన రైతుల వరకూ ఈ విషయం తెలిసినదే. ఇప్పటిదాకా వివిధ రాష్ట్రాల అనుభవం చూసినా, దీనికి ఉత్తర దిక్కునున్న సంగారెడ్డి జిల్లా 'నిమ్జ్' (నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్)ను చూసినా, దక్షిణానున్న జడ్చర్లలో 964 ఎకరాల్లోని సెజ్ చూసినా సేకరించిన భూమికి, దాన్లో వెలిసే కంపెనీలకు, వచ్చే ఉపాధికీ అసలు పొంతనే లేదు. రైతులకున్న భూములు పోతున్నాయి. ఉద్యోగాలు దొరకడం లేదు. దొరికినా అన్స్కిల్డ్ లేబర్ పనులు, అదీ కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటున్నాయి. పైగా కాలుష్యాన్ని కొనితెచ్చు కుంటున్నారు. ఇవన్నీ 'అసలు' సమస్యలు. వీటిపై ప్రధాన మీడియాలో చర్చేలేదు. కనీసం కొందరు వామపక్ష మేధావులు మాట్లాడే ఉపన్యాసాల కవరేజి కూడా ఇవ్వట్లేదు. రాష్ట్రంలో లక్షలాది రైతులకి సంబంధించిన రుణమాఫీ సమస్య అలానే ఉంది. 20 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ప్రభుత్వం చెప్తున్నట్లే ఇంకో ఇరవై లక్షల మందికి 13 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఖరీఫ్ అయిపోయింది. రబీ సీజన్ ప్రారంభమవుతోంది. 'రైతు భరోసా' ఎకరానికి రూ.7,500 చొప్పున ఇస్తానన్నది ఇవ్వలేకపోతున్నారు. వ్యవసాయ ప్రధాన రాష్ట్రంలో ఈ పరిస్థితి వల్ల రైతాంగం తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నది. ఇది రాష్ట్ర జీఎస్డీపీపై ప్రభావం చూపుతుంది. మొత్తం మీద ప్రజల కష్టాలు ఎన్నోరెట్లు పెరిగాయి. పిల్లల చదువులకి, వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు చేయవలసి వస్తున్నది. నేటి సమాజంలో బహుశా అప్పులేని వారు దాదాపు ఉండరు. రైతాంగం మరీ అప్పుల్లో కూరుకుపోతున్నది. ఈ దశలో ఉన్న కాస్త భూమినైనా చేజారిపోకుండా చూసుకునేందుకు చాలా సందర్భాల్లో తెగించి పోరాడు తున్నారు. ఆ విషయం గమనించకుండా అంతా ప్రాయోజిత కార్యక్రమమేనని ప్రభుత్వ పెద్దలు కొట్టిపారేయడం తగదు. సుమారు 1,300 ఎకరాల భూమిని ఫార్మాసిటీ మింగేయడం నిజమైన సమస్య. దాన్ని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. ఫ్యాక్టరీలు రావద్దని ఎవరూ చెప్పరు. దానికి సేకరించాల్సిన భూమి ఏ తరహాది? రెండు పంటలు పండే భూమిని ఎట్టి పరిస్థితుల్లో సేకరించరాదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలి వంటి విషయాలపై రైతులను ఒప్పించుకుని ముందుకు సాగడమే ఉత్తమ మార్గం. అదే సమయంలో ఫార్మా కర్మాగారాలవల్ల ఏర్పడే జల, వాయు కాలుష్యాలు ప్రజల జీవించే హక్కులకే గొడ్డలిపెట్టు. దీనికి పరిష్కారమేమిటో ప్రభుత్వమే చెప్పాలి. వికారాబాద్ జిల్లాలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సంబంధించిన పై అంశాలన్నీ పరిగణనలోకి తీసుకునే రేవంత్ సర్కార్ ముందుకుసాగాలి. చివరిగా ఒక విషయాన్ని గుర్తించాలి. 'అసలు' సమస్యలు ప్రజల జీవితాలతో పెనవేసుకున్నవి. ఏరుదాటారు కాబట్టి వాటి గురించి ప్రభుత్వ పెద్దలు మాట్లాడకపోవడం అన్యాయం. దాన్ని మీడియాలో ఎక్స్పోజ్ చేయకపోవడం అనైతికం.

# ధరలు పైపైకి...




రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 6.21 శాతం పెరిగి 14 నెలల గరిష్టానికి చేరుకుందన్న వార్త సామాన్యుల గుండె గుభేలుమనిపిస్తోంది. సెప్టెంబర్‌లో 5.49గా ఉన్నదల్లా నెల రోజుల్లో మరింత పెరగడం ఆందోళనకరం. సోమవారంనాడు కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ వెల్లడించిన వివరాలు, ఈ రెండు వారాలుగా 'బేర్'మంటున్న స్టాక్ మార్కెట్లు, దిగజారుతున్న రూపాయి విలువ వంటి అంశాలు భారత ఆర్థిక వ్యవస్థ ఎంతటి గందరగోళ పరిస్థితికి చేరువవుతుందో తేటతెల్లం చేస్తున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల తీవ్రమైన అంశంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారమే కూరగాయల ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 36 శాతం కాగా అక్టోబర్‌లో 42 శాతానికి ఎగబాకింది. వంట నూనెల ధరలు గడచిన రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా 9.5 శాతం పెరిగాయి. గత రెండు నెలల్లోనే పామాయిల్ లీటర్ రూ.40, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.45 పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని పెంచి ఆజ్యం పోసింది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికీ ప్రభుత్వ విధానానికీ వున్న లంకెను వివరించడానికి ఇంతకన్నా ఏం కావాలి? మొత్తంగా ఆహార ద్రవ్యోల్బణం ఇలాగే కొనసాగుతూపోతే సామాన్యులను ఆహార భద్రతకు దూరం చేస్తుంది. పిల్లలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం మరింతగా విజృంభిస్తుంది. కాబట్టి భవిష్యత్తరాలను కూడా ప్రభావితం చేసే ప్రమాదం ముంచుకొస్తోంది. తస్మాత్ జాగ్రత్త! దలాల్ స్ట్రీట్‌పై మరోమారు బేర్ పంజా విసిరింది. మదుపర్లు ఒక్క పూటలోనే రూ.5 లక్షల కోట్లకు పైగా నష్టపోయిన దుస్థితి. ఇదేదో ఒక్క రోజుకో ఒక్క వారానికో పరిమితమైన పరిస్థితి కాదు. గడచిన రెండు వారాల్లో దాదాపు ప్రతి సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురవుతున్నాయి. గడిచిన ఏడు సెషన్లలో ఏకంగా రూ.25 లక్షల కోట్లకుపైగా మదుపర్ల సంపద ఆవిరయ్యింది. ద్రవ్యోల్బణ భయాల నేపథ్యంలో మదుపర్లు ముందస్తు అప్రమత్తతతో అమ్మకాలను వేగవంతం చేస్తున్నారు. గత సోమవారం ఒక్క సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,306 కోట్ల విలువ చేసే పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారంటే ధోరణి ఎలావుందో విదితమవుతోంది. గత అక్టోబర్ నెలలో ఏకంగా రూ.1.14 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోగా%ొ% ఈ నవంబర్ నెలలో ఇప్పటి వరకు రూ.25 వేల కోట్లు పైగా తరలించుకుపోయారు. ఈ పరిణామం భారత మార్కెట్లు వరుసగా పతనం కావడానికి దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వ్ బ్యాంకు నిల్వల నుండి 2,600 కోట్ల డాలర్లు (సుమారు రూ. 2 లక్షల 20 వేల కోట్ల విలువ) విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించింది. ఇలా కరగదీస్తుండడంతో భారత విదేశీమారక ద్రవ్య నిల్వలు నెలనెలా తరిగిపోతున్నాయి. ఆర్‌బిఐ జోక్యం చేసుకుంటున్నప్పటికీ అంతర్జాతీయ విపణిలో రూపాయి విలువ పతనమవుతూనే ఉంది. దానికి ఫుల్‌స్టాప్ పడడంలేదు. ఇదే సమయంలో భారత ఎగుమతులు స్వల్పంగా పెరిగినప్పటికీ దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి. ఆ దెబ్బతో అటు వాణిజ్య లోటు పెరగడం, మరోవైపున విదేశీమారక ద్రవ్య నిల్వలు తరగడం ఆర్థిక వ్యవస్థను మరింతగా ఒత్తిడికి గురి చేస్తున్న పరిణామాలు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల అనంతరం ఆర్‌బిఐ జోక్యం ఎలా వుంటుందో, ద్రవ్య సమీక్షలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు. అంతర్జాతీయ విపణిలో పరిణామాల ప్రభావమూ పరిగణన లోకి తీసుకోవాలి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలవల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నది నిర్వివాదాంశం. ఇప్పటికైనా సర్కారు తెలివి తెచ్చుకొని ఈ దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, దేశీయ మార్కెట్ల వృద్ధికీ అవసరమైన విధానాలను అనుసరించాలి. దిగుమతుల పైన, విదేశీ మదుపరులపైన అతిగా ఆధారపడే విధానాలు విడనాడాలి. అయితే, కార్పొరేట్ మతతత్వ కూటమి ప్రభుత్వం తనంతట తానుగా అలాంటి విధానపరమైన మార్పునకు పూనుకోదు. అందుకోసం విశాల ఐక్య ప్రజా ఉద్యమాలు పెరగాల్సిందే!

# బుల్డోజింగ్‌కి చెంపపెట్టు





నిందితుల ఇళ్లను కూల్చివేసే 'బుల్డోజరు న్యాయం' రాజ్యాంగ విరుద్ధమని భారత అత్యున్నత న్యాయస్థానం బుధవారం నాడు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు బిజెపి పాలకులకు చెంపదెబ్బ. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి తక్షణం స్వస్తి చెప్పాలని, అధికారులే న్యాయమూర్తుల పాత్ర పోషించడానికి వీలు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరించాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించింది. దాదాపు ఏడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వాన ఉన్న కాషాయ ప్రభుత్వం ఈ బుల్డోజింగ్ విధ్వంసానికి తెర లేపింది. ఆ తరువాత అది రాజకీయ భిన్నాభిప్రాయం కలిగి ఉన్నవారిపైనా, నిరసనలు వ్యక్తం చేసిన వారిపైనా ప్రయోగించే ఆయుధంగా మారింది. బిజెపి అధికారంలో ఉన్న చాలా రాష్ట్రాలు కూల్చివేతల దుర్మార్గాన్ని ఒక విధానంగా కొనసాగించాయి. "మీ ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తాం.. జాగ్రత్త!" అని పలువురు బిజెపి నాయకులు నిరసనకారులను హెచ్చరించటం రివాజుగా మారిపోయింది! ముఖ్యంగా ఒక మతాన్ని లక్ష్యంగా పెట్టుకొని సాగించిన కూల్చివేతల దుర్మార్గం ఈ ఏడేళ్లలో ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, అస్సాం తదితర రాష్ట్రాలకు పాకింది. బిజెపికి వ్యతిరేకంగా గొంతు వినిపిస్తున్నారన్న కారణంతో ఒక్క ఉత్తర ప్రదేశ్‌లోనే 4.5 లక్షల ఇళ్లను కూల్చివేశారు. బుల్డోజింగ్ అనే వికృత విష సంస్కృతి భారత రాజకీయ చిత్రపటంలో ఒక మురికి మరకలా ముద్రితమైంది. బిజెపి పాలకుల చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజర్ న్యాయాన్ని విమర్శిస్తూ అనేక ప్రజాస్వామిక సంస్థలూ పార్టీలూ నిరసన గళం వినిపించాయి. పార్లమెంటులో సిపిఎం, వామపక్ష సభ్యులూ ఇతరులూ గట్టిగా మాట్లాడారు. అయినా, బిజెపి తన కక్షపూరిత విధానాన్ని వదులుకోలేదు. ఎన్‌ఆర్‌సి - సిఎఎ నిరసనల్లో పాల్గొన్న వారిని, వివిధ సందర్భాల్లో పాలక పక్షానికి వ్యతిరేకంగా ర్యాలీలు జరిపిన వారిని లక్ష్యంగా పెట్టుకొని వారి నివాసాలను కూల్చివేసింది. కొన్ని సందర్భాల్లో నేర సంబంధ కేసుల్లోని నిందితుల ఇళ్లపైనా బుల్డోజరు ప్రయోగించింది. అక్రమ నిర్మాణాలనో, మరొకటో కారణంగా చూపించి, జీవించే హక్కు మీద కర్కశంగా దాడి చేసింది. అదేదో దేశభక్తయుత కార్యక్రమంగా కాషాయవాదులు ఘనంగా కీర్తించుకొని, యోగి ఆదిత్యనాథ్‌ని ఆకాశానికి ఎత్తేశారు కూడా! అయితే, దేశంలోనూ, బయటా ఈ ఆటవిక న్యాయంపై పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అయ్యాయి. నిరసన వ్యక్తీకరించిన ముస్లిం సమాజంపై అధికార బిజెపి కక్షపూరితంగా బుల్డోజర్లను ప్రయోగిస్తున్నదని ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆందోళన వ్యక్తం చేసింది కూడా. బుల్డోజింగ్ అన్యాయంపై సుప్రీం కోర్టులో దాఖలైన వ్యాజ్యాలను జస్టిస్ బిఆర్ గవారు, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ దశలోనే బుల్డోజర్ల కూల్చివేతలను తీవ్రంగా తప్పుపట్టింది. బుధవారం నాడు 95 పేజీల సవివరమైన తీర్పును వెలువరిస్తూ, అనేక కీలకమైన వ్యాఖ్యలు చేసింది. "నిందితులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయి. ఒక అధికారి న్యాయమూర్తిలా వ్యవహరించి, నిందితుడి ఆస్తిని నేలమట్టం చేయడం అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘించటమే అవుతుంది." అని పేర్కొంది. "ఇంట్లో ఉన్న పిల్లలు, మహిళలు, వ్యాధిగ్రస్థ వృద్ధులు రోడ్డున పడతారన్న విచక్షణ, వివేచన లేకుండా ఆగమేఘాల మీద కూల్చివేతలకు పాల్పడ్డం ఆర్టికల్ 19 ఉల్లంఘనే అవుతుంది." అని స్పష్టం చేసింది. నేరారోపణ, నిరూపణ, శిక్ష నిర్ధారణ వంటివి ఒక క్రమపద్ధతిలో జరగాలని, నేరారోపణ చేసినవాళ్లే తీర్పును వెలువరించి, శిక్షలు అమలు చేయడం నేరం అవుతుందని హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలు అయినప్పుడు నోటీసుల జారీ, సమాధానానికి 15 రోజుల వ్యవధి ఇవ్వడం వంటి చట్టబద్ధమైన ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని, కోర్టులు కూల్చివేత ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంలోనూ తొందరపాటు పనికి రాదని స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే అధికారులే బాధ్యత వహించి, కూల్చిన కట్టడాలను సొంత ఖర్చులతో నిర్మించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. రాజకీయంగా లబ్ధి పొందటమే ప్రధాన లక్ష్యంగా బరి తెగిస్తున్న బుల్డోజింగ్ పాలకులకు ఈ తీర్పుతోనైనా బుద్ధి రావాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## చరిత్ర సృష్టించిన హారీస్ రౌఫ్



పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రౌఫ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో పాక్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా షాదాబ్ ఖాన్ సరసన? నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఇవాళ (నవంబర్ 16) జరుగుతున్న మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన రౌఫ్ ఈ ఘనత సాధించాడు. రౌఫ్ తన 72 ఇన్నింగ్స్‌ల టీ20 కెరీర్‌లో 107 వికెట్లు తీయగా.. షాదాబ్ ఖాన్ 96 ఇన్నింగ్స్‌ల్లో 107 వికెట్లు పడగొట్టాడు. పాక్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో హారీస్ రౌఫ్, షాదాబ్ ఖాన్ తర్వాత షాహిద్ అఫ్రిది (97 వికెట్లు), షాహీన్ అఫ్రిది (96) ఉన్నారు. 2020లో టీ20 అరంగేట్రం చేసిన రౌఫ్ కేవలం నాలుగేళ్ల వ్యవధిలోనే పాక్ తరఫున లీడింగ్ వికెట్‌టేకర్‌గా అవతరించాడు. ఆసీస్‌తో మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన రౌఫ్ మరో ఘనత కూడా సాధించాడు. ఆస్ట్రేలియా గడ్డపై అత్యుత్తమ గణాంకాలు (4-0-22-4) నమోదు చేసిన విదేశీ బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన నువాన్ కులశేఖర పేరిట ఉండేది. కులశేఖర 2017లో నాలుగు వికెట్లు తీసి 31 పరుగులిచ్చాడు. ఈ జాబితాలో రౌఫ్, కులశేఖర తర్వాత కృనాల్ పాండ్యా (4/36), క్రిస్ వోక్స్ (3/4), టిమ్ సౌథీ (3/6) ఉన్నారు. మ్యాచ్ విషయానికొస్తే.. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండో టీ20లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. హారీస్ రౌఫ్ (4/22), అబ్బాస్ అఫ్రిది (3/17), సూఫియాన్ ముఖీమ్ (2/21) ఆసీస్ పతనాన్ని శాశించారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో మాథ్యూ షార్ట్ (32) టాప్ స్కోరర్‌గా నిలువగా.. జేక్ ఫ్రేజర్ (20), మ్యాక్స్‌వెల్ (21), స్టోయినిస్ (14), టిమ్ డేవిడ్ (18), ఆరోన్ హార్డీ (28) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ 18 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలవాలంటే 12 బంతుల్లో 24 పరుగులు చేయాలి. కాగా, ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా గెలుపొందిన విషయం తెలిసిందే.

## సిక్సర్ల వర్షం? కురిపించిన రుతురాజ్



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు భారత్, భారత్-ఏ మధ్య వాకా వేదికగా ప్రాక్టీస్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ టీమిండియా ఆటగాళ్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా షెడ్యూల్ చేశారు. ఈ మ్యాచ్‌లో ఇండియా-ఏకు ఆడుతున్న రుతురాజ్ గైక్వాడ్ సిక్సర్ల వర్షం కురిపించాడు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌లో రెండు.. మానవ్ సుతార్, హర్షిత్ రాణా బౌలింగ్‌లో తలో సిక్సర్ బాదాడు. ఈ మ్యాచ్‌లో గంటకు పైగా బ్యాటింగ్ చేసిన రుతురాజ్ ఆతర్వాత సర్ఫరాజ్ ఖాన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం ఇచ్చాడు. రుతురాజ్ ఇటీవలే ఆస్ట్రేలియా-ఏతో జరిగిన రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్-ఏ జట్టుకు సారథ్యం వహించాడు. ఈ సిరీస్‌లో రుతురాజ్ ఆశించిన మేరకు రాణించకపోయినప్పటికీ ప్రాక్టీస్ మ్యాచ్‌లో మాత్రం ఇరగదీశాడు. తాజా ఇన్నింగ్స్‌తో రుతురాజ్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను మెప్పించి తుది జట్టులో (ఆస్ట్రేలియాతో తొలి టెస్ట్‌కు) చోటు దక్కించుకుంటాడేమో వేచి చూడాలి.

చెమటోడ్చిన విరాట్, యశస్వి, గిల్

రుతురాజ్ విషయాన్ని పక్కన పెడితే, టీమిండియా కీలక ఆటగాళ్లు విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ కూడా ప్రాక్టీస్ మ్యాచ్‌లో చెమటోడ్చారు. ఈ ముగ్గురు ఈ మ్యాచ్‌లో తలో రెండుసార్లు బ్యాటింగ్ చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన విరాట్.. సెకెండ్ ఇన్నింగ్స్‌లో ఆశాజనకమైన ప్రదర్శన చేశాడు. యశస్వి జైస్వాల్ షార్ట్ బాల్స్‌ను మంచి టెక్నిక్‌తో ఎదుర్కొన్నాడు. శుభ్‌మన్ గిల్ సైతం తొలి ఇన్నింగ్స్‌లో తడబడినప్పటికీ.. సెకండ్ ఇన్నింగ్స్‌లో స్థాయి మేరకు రాణించాడు. బౌలర్లలో ముకేశ్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ముకేశ్ ఆస్ట్రేలియా-ఏతో జరిగిన అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. అయితే అతను భారత మెయిన్ జట్టులో లేని విషయం? తెలిసిందే. భారత సెలెక్టర్లు ముకేశ్‌ను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్ట్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

## మైక్ టైసన్‌కు షాకిచ్చిన యువ బాక్సర్ జేక్ పాల్




ప్రపంచ మాజీ హెవీ వెయిట్ చాంపియన్ మైక్ టైసన్ ఊహించని షాక్ తగిలింది. టెక్సాస్‌లో జరిగిన బిగ్ బౌట్‌లో మైక్ టైసన్‌ను సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, యువ బాక్సర్ జేక్ పాల్ ఖంగు తినిపించాడు. ఈ మ్యాచ్‌లో జేక్ పాల్ చేతిలో 74-78 తేడాతో ఐరన్ మైక్ మైక్ ఓటమిపాలయ్యాడు. టైసన్ గేమ్‌లో వయస్సు ప్రభావం స్పష్టంగా కనిపించింది. 58 ఏళ్ల టైసన్ తనకంటే 37 ఏళ్ల చిన్నోడైన జేక్ సూపర్ పంచ్‌లకు తట్టుకోలేకపోయాడు. తొలి రెండు రౌండ్లలో మైక్ టైసన్ ఆధిపత్యం కనబరిచినప్పటకి.. తర్వాతి 8 రౌండ్లలో జేక్ల్ త పాన అద్భుతమైన బాక్సింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాడు. ఆ తర్వాత మైక్ తిరిగి కమ్‌బ్యాక్ ఇవ్వలేకపోయాడు. కొన్ని పంచ్‌లు ఇచ్చినప్పటికి పెద్దగా పవర్ కన్పించలేదు. దీంతో మహాబలుడు మైక్ టైసన్ యువ బాక్సర్ చేతిలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అయితే గెలిచిన వెంటనే జేక్ పాల్ మైక్ టైసన్‌కు తల వం?చి నమస్కరించాడు. టైసన్ కూడా పాల్‌ను మంచి ఫైటర్‌గా కొనియాడాడు. ఇక విజేతగా నిలిచిన బాక్సర్ జేక్ పాల్ కు 40 మిలియన్ అమెరికా డాలర్ల ప్రైజ్ మనీగా లభించింది. కాగా మ్యాచ్ ఈ మొదలు కాగాగే పోటెత్తిన వ్యూయర్‌షిప్‌తో నెట్‌ఫ్లిక్స్ క్రాష్ అయింది.



## అందులో సీక్రెట్ ఏమీ లేదు..

## వారిద్దరూ మాత్రం అద్భుతం

జోహన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో టీ20లో 135 పరుగులతో టీమిండియా భారీ విజయాన్ని అందుకుంది. తద్వారా నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1 తేడాతో భారత్ సొంతం చేసుకుంది.

**ఆఖరి టీ20లో భారత బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు.**

తిలక్ వర్మ (47 బంతుల్లో 120 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 10 సిక్స్‌లు), సంజూ శాంసన్ (56 బంతుల్లో 109 నాటౌట్‌బీ 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) మెరుపు సెంచరీలతో చెలరేగారు. ఫలితంగా టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేధనలో దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే ఆలౌటైంది.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లతో సత్తాచాటగా.. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తలా రెండు వికెట్లు సాధించారు. ఇక ఈ విజయంపై మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పందించాడు. ఈ విజయం తనకెంతో ప్రత్యేకమని సూర్య చెప్పుకొచ్చాడు.

వారిద్దరూ అద్భుతం: సూర్య

"పరిస్థితులకు అనుగుణంగా మారి ఆడటంలో ఎటువంటి రహస్యం లేదు. మేము డర్బన్‌లో అడుగుపెట్టిన వెంటనే మా ప్రణాళికలను సిద్ధం చేసుకున్నాము. మేము గతంలో దక్షిణాఫ్రికాకు వచ్చినప్పుడు ఎలా ఆడామో ఈ సారి కూడా అదే బ్రాండ్ ఆఫ్ క్రికెట్‌ను కొనసాగించాలని నిర్ణయించుకున్నాము.ఫలితాలు గురించి మేము ఎప్పుడూ ఆలోచించలేదు. తిలక్ వర్మ, సంజూ శాంసన్ ఇద్దరూ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. ఇద్దరిలో ఎవరిది గొప్ప నాక్ అని ఎంచుకోవడం నాకు చాలా కష్టంగా ఉంది. వారిద్దరితో పాటు అభిషేక్ కూడా తన బ్యాటింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాడు.ఉష్ణోగ్రత తగ్గిన అనంతరం బౌలింగ్‌కు అనుకూలిస్తుందని భావించాం. చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయవచ్చని మా బౌలర్లకు చెప్పారు. అందుకు తగ్గట్టే వారు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మేము ఇక్కడే మా తదుపరి టీ20 వరల్డ్‌కప్‌ను ఆడనున్నాము.దక్షిణాఫ్రికా వంటి పరిస్థితుల్లో విజయాలు సాధించడం అంత ఈజీ కాదు. కాబట్టి ఇది ఎంతో ప్రత్యేకమైన విజయం. కోచింగ్ స్టాప్ కూడా మాకు ఎంతో సపోర్ట్‌గా ఉన్నారు. ఈ సిరీస్ మొదటి రోజే మాకు ఓ క్లారిటీ ఇచ్చేశారు. మీకు నచ్చిన విధంగా ఆడడండి, మేము కూర్చోని మీ ప్రదర్శనను ఎంజాయ్ చేస్తాము అని మాతో చెప్పారు" అని పోస్ట్ మ్యాచ్ ప్రేజేంటేషన్‌లో సూర్య పేర్కొన్నాడు.







# చైతూ రేసింగ్ ఫీవర్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్యకు బైక్స్, కార్స్ అంటే ఎనలేని ఇష్టమని చాలా ఇంటర్వ్యూలలో చెప్పాడు. అప్పుడప్పుడు సోలో రైడ్స్ తో కూడా అతను వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. ఇక సోషల్ మీడియాలో రీసెంట్ గా ఒక స్పెషల్ మూమెంట్స్ తో తనకు ఇష్టమైన రేసింగ్ గురించి వివరణ ఇచ్చారు. ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో తన రేసింగ్ జట్టుతో తీసుకున్న ఫోటోలు షేర్ చేయడం అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించింది. / ఈ సీజన్ ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2024లో చైతూ ఆధ్వర్యంలోని హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీ ప్రదర్శనలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసింది. చైతూ ఈ ప్రయాణాన్ని ప్యాషన్, మరియు మరపురాని క్షణాలతో నిండి ఉందని అభివర్ణించారు. ప్రస్తుతం ఫార్ములా 4 డ్రైవర్ టైటిల్ రేస్‌లో ఉన్న బ్లాక్ బర్డ్స్ జట్టు విజయం సాధించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ పోస్టులో చైతన్య తన జట్టుతో కలిసి దిగిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మొదటి ఫోటోలో చైతన్య ఒక ఫార్ములా 4 రేసింగ్ కార్ పక్కన నిలబడి, స్టన్ అయ్యేక పోజ్ ఇచ్చారు. ఈ కారు డిజైన్ స్టైలిష్‌గా ఉండి, జట్టు ప్యాషన్‌కు గుర్తుగా నిలుస్తుంది. చైతూ జట్టు సభ్యులు అంతా పక్కన నిలబడి, వారి విజయపరంపరను సంతోషంగా పంచుకుంటున్నారు. రెండవ ఫోటోలో బ్లాక్ బర్డ్స్ జట్టు సభ్యులందరూ కలిసి గ్రాండ్ ఫినాలేకు సన్నాహాలు చేస్తూ, ఒక గ్రూప్ ఫోటోలో కనిపిస్తున్నారు. ఈ ఫోటోలోని అందరి ముఖాలపై విజయంతో కూడిన ఆనందం చూడవచ్చు. ఇది చైతూ జట్టులోని ఐక్యతను, ఆత్మవిశ్వాసాన్ని మరింతగా ప్రతిబింబిస్తుంది. మూడవ ఫోటోలో రేసింగ్ ట్రాక్‌లో ఫార్ములా 4 కార్లు వేగంగా పరుగులు తీయడం చూడొచ్చు. ఈ క్షణాలు ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే విధంగా ఉన్నాయి. హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ రేసింగ్ జట్టు విజయపరంపర సాధించే దిశగా వేగంగా దూసుకుపోతుండగా, ఈ ఫోటో రేసింగ్ జట్టు స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఇక ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో మొత్తం ఆరు జట్లు పోటీ పడుతుండగా, హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్‌తో పాటు కోల్‌కతా రాయల్ టైగర్స్, చెన్నై టర్బో రైడర్స్, స్పీడ్ డెమోన్ దిల్లీ, గోవా ఏసెస్ జేఏ, బెంగళూరు స్పీడ్ స్టార్స్ వంటి బలమైన జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలో అగ్రస్థానంలో నిలిచేందుకు జట్లు పోటీ పడ్డయు. చైతూ టీమ్ విజయం సాధించే అవకాశాలు బలంగా ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు. చివరగా, ఈ పోస్ట్‌లోని హ్యాష్‌ట్యాగ్‌లు మరియు చైతూ రాసిన మాటలు జట్టు పట్ల ఆయనకున్న ప్యాషన్‌ను వ్యక్తపరుస్తున్నాయి. “స్పీడ్ మీట్స్ స్పిరిట్” అని పేర్కొంటూ, చైతూ ఈ పోటీలో తన స్ఫూర్తిని పంచుకున్నారు. ఇక ప్రస్తుతం చైతూ తండేల్ సినిమాతో సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదల కానుంది.



# చెలరేగి ఆరబోసిన ‘హీరామండి’ వేశ్య!



కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన %-%హీరామండి%-%లో ఒక వేశ్య పాత్రలో నటించింది సంజీదా షేక్. తన కంటే సీనియర్ నటీమణులతో పోటీపడి మరీ నటించింది. తనదైన అందం, నటనాభినయంతో మంత్రముగ్ధులను చేసింది ఈ బ్యూటీ. ఈ సినిమా కంటే ముందే బుల్లితెరపైనా ఈ భామకు నటిగా అనుభవం ఉంది. / హీరామండి నటి సంజీదా షేక్ వ్యక్తిగత జీవితం కూడా సోషల్ మీడియాల్లో డిబేటబుల్ ఎలిమెంట్. ఈ బ్యూటీ ఒంటరి తల్లి. భర్తకు విడాకులిచ్చాక తన కూతురితో కలిసి నివశిస్తోంది. ఇటీవల తన మాజీ భర్త, నటుడు అమీర్ అలీ గురించి సంజీదా ఓపెన్ గా మాట్లాడారు. 2012లో పెళ్లయింది. వారికి ఐరా అలీ అనే కుమార్తె కూడా ఉంది. కానీ మనస్ఫర్థలతో సంజీదా- అమీర్ అలీ 2021లో విడిపోయారు. సంజీదా షేక్ తన జీవితంలోని సవాళ్లు, దుఃఖాన్ని అధిగమించానని, డిప్రెషన్ నుంచి బయటపడ్డానని కూడా తెలిపింది. మిమ్మల్ని డిమోటివేట్ చేయడానికి ప్రయత్నించే భాగస్వాములు ఉన్నారు.. మీరు ఏమీ చేయలేరని మీకు చెప్తారు. లేదా మీరు దీన్ని చేయలేరు అంటారు. అలాంటి వారికి దూరంగా ఉండటం మంచిది. మీరు సంతోషంగా ఉన్న ప్రతి సంబంధంలో కొన్ని దశలు ఉంటాయి. ఆ దశలు దాటితే ఏం చేయాలో నిర్ణయించుకోండి. నేను నా కోసం విడిపోయాను. ఎందుకంటే నేను నన్ను ప్రేమించడం ప్రారంభించాను. నాకే ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించాను. ఇది చాలా చాలా ముఖ్యమైనది! అని సంజీదా షేక్ బ్రేకప్ గురించి మాట్లాడారు. ఒంటరి తల్లిగా ఉండటం ఎలా అనిపిస్తుంది? అని ప్రశ్నిస్తే... ఒంటరి తల్లి అంటే ఏమిటి? అని ఎదురు ప్రశ్నించారు. నేను ఒక తల్లిని. ఒక తల్లి తల్లి అని నేను అందరికీ చెప్తాను. ఒంటరిగా ఉందా లేదా అనేది పట్టింపు లేదు. నా బాధ్యతలు మారవు. ఒక తల్లిగా నేను ఏమి చేయాలో అది చేస్తాను అని అంది. హీరమండికి ముందు %-%ఫైటర్%-%లో హృతిక్ రోషన్, దీపికా పదుకొనే లతో కలిసి కనిపించింది. జానే పెహచానే సే యే అజ్నాబి, బదల్తే రిష్టన్ కి దస్తాన్, ఇష్క్ కా రంగ్ సఫేద్ వంటి అనేక టీవీ షోలలో కనిపించింది. సోషల్ మీడియాల్లోను సంజీదా షేక్ యాక్టివ్ గా ఉన్నారు. సంజీదా తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. ఈ భామ గ్లామరస్ ఫోటోషూట్ వెబ్ ని వేడెక్కిస్తోంది.

# రకుల్ మసాలా అందం..



లెగ్స్ తోనే హీట్ పెంచేసిందిగా రకుల్ ప్రీత్ సింగ్ మళ్ళీ గ్లామర్ డోస్ పెంచేసింది. బాలీవుడ్ కు వెళ్లిన తరువాత ఊహించని ట్రాక్ లో వెళుతున్న అమ్మడు సోషల్ మీడియాలో కూడా గ్లామరస్ బ్యూటీలకు గట్టి పోటీని ఇస్తోంది. ఒక ఫోటోషూట్‌లో తెల్లని మోడ్రన్ అవుట్ఫిట్‌లో మెరిసిపోతూ ఆమె అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ఈ లుక్స్‌లో ఆమె అందం, హుందాతనం మరింత పెరిగి, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున క్రేజ్ పొందింది. / “మసాలా” మ్యాగజైన్ కవర్ పేజ్‌లో ఆమె ఈ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ పొగడ్తలతో కామెంట్ బాక్స్ ను నింపేస్తున్నారు. రకుల్ ప్రీత్ తన సినీ ప్రస్థానాన్ని టాలీవుడ్‌లో “కెరటం” సినిమాతో స్టార్ట్ చేసింది. అయితే, “వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్” సినిమాతో తొలి సక్సెస్‌ను అందుకుని, తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. తక్కువ సమయంలోనే ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో జోడీ కట్టే ఛాన్స్‌ను అందుకుంది. ఆ తర్వాత తమిళ పరిశ్రమలో అడుగుపెట్టి అక్కడ కూడా మంచి గుర్తింపు పొందిన అమ్మడు, ఆ తర్వాత బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టింది. అక్కడ ఆమె నటనను నిరూపించుకుంటూ వరుసగా అవకాశాలు అందికుంది. “దే దే ప్యార్ దే,” “మేడే” వంటి సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. అయితే ఇటీవల వచ్చిన “ఇండియన్ 2” డిజాస్టర్ అవ్వడంతో మళ్ళీ ఫామ్ కోల్పోయినట్లయ్యింది. ఇన్ స్టాగ్రామ్ లో 23.7 మిలియన్ ఫాలోవర్స్‌తో రకుల్ ప్రీత్ మంచి క్రేజ్ అందుకుంటోంది. తన గ్లామర్ ఫోటోషూట్స్ తో పాటు, జీవితంలోని ప్రత్యేక క్షణాలను అభిమానులతో పంచుకుంటూ, నిత్యం హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఫిట్నెస్ వీడియోలతో పాటు గ్లామరస్ పిక్స్ షేర్ చేస్తూ ఆమె యువతరాన్ని ఆకట్టుకుంటోంది. ఇక రకుల్ ప్రీత్ జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత కూడా తన కెరీర్‌పై సమర్పణతో ముందుకు సాగుతోంది. కొత్త ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ తన ప్రత్యేకతను చుపిస్తోంది.

# క్లోజప్‌లో అందాల టీనా దత్తా



హిందీ బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన టీనా దత్తా రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.6 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా హీరోయిన్స్ మాదిరిగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు మరోసారి తన అందమైన ఫోటోల కారణంగా వార్తల్లో నిలిచింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ టీనా దత్త సొంతం అంటూ ఈ క్లోజప్ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుందని నెటిజన్స్‌తో పాటు మీడియా వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా టీనా దత్తా ఈ అందమైన బ్లాక్ ఔట్ ఫిట్ డ్రెస్‌తో ఉన్న ఫోటో లను షేర్ చేసింది. క్లోజప్‌లో క్లీవేజ్ షో తో మతి పోగొట్టిన ఈ అమ్మడు మూడు పదుల వయసు దాటినా పడుచు అమ్మాయి మాదిరిగానే ఉంది అనే అభిప్రాయం కలిగిస్తుంది. సాధారణంగా బుల్లితెరపై కనిపించే ముద్దుగుమ్మలు హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోయింగ్ సొంతం చేసుకోలేరు. కానీ తన అందంతో టీనా ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్స్ కి ఉన్న ఫాలోయింగ్‌ను, ఫ్యాన్స్ ఆధరణ సొంతం చేసుకుంది. ముందు ముందు ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారానే కాకుండా సినిమాల ద్వారా కూడా మెప్పించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. %సూశ్రీంశీ =ఘుం% - హొంబాలే నరసింహా.. లుక్కుతోనే షాక్ ఇచ్చారుగా టీనా ఈ ఫోటోలతో పాటు ఒక చిన్న కవిత వంటిది షేర్ చేసింది. వయోలిన్‌లు ప్లే అవుతాయి మరియు దేవదూతలు ఏడుస్తున్నారు, నక్షత్రాలు ఒకదానికొకటి సమలేఖనం అయినప్పుడు, నేను అక్కడ ఉంటాను కాదు, నేను వాటిని అన్నింటి గురించి పట్టించుకోను.. ‘నాకు కావలసింది ప్రేమించబడటం మాత్రమే మరియు నేను శ్రద్ధ వహించేది మీరు మాత్రమే నేను పచ్చబొట్టు లాగా లేదు, నేను నొప్పి గురించి పట్టించుకోను నేను అగ్ని గుండా మరియు వర్షంలో నడుస్తాను అంటూ కొన్ని లైన్స్‌ను షేర్ చేసింది. హిందీ బుల్లి తెరపై సుదీర్ఘ కాలంగా సందడి చేస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ముద్దుగుమ్మ టీనా దత్తా హిందీ బిగ్‌బాస్ లో కనిపించి ప్రశంసలు దక్కించుకుంది. ముఖ్యంగా పలు కామెడీ షోల్లో ఇంకా రియాల్టీ షోల్లో కనిపించడంతో పాటు కొన్ని సినిమాల్లోనూ నటించింది. హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కినా చిన్న చితకా పాత్రలు వద్దు అనే ఉద్దేశ్యంతో సినిమాలకు దూరంగా ఉంటోంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో హడావుడి చేస్తున్న టీనా మళ్లీ సినిమాల్లో ఎంట్రీ ఇవ్వాలని భావిస్తుందనే వార్తలు వస్తున్నాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com